RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 16 సెప్టెంబర్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:93

## అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలి

## ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని కోరారు.

భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

మిగతా 2 లో

## డాక్టర్ మన్మోహన్ సింగ్ ఫెలోస్ తొలి బ్యాచ్ పూర్తి.. అభినందనలు తెలిపిన రాహుల్ గాంధీ





మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద నిర్వహిస్తున్న 'మన్మోహన్ సింగ్ ఫెలోస్' తొలి బ్యాచ్ విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఢిల్లీలోని ఇందిరా భవన్ లో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ గారు, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (AIPC ) చైర్ పర్సన్ మధుయాష్కి గౌడ్ గారు, మాజీ చైర్ పర్సన్ ప్రవీణ్ చక్రవర్తి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గారు.. శిక్షణ పూర్తి చేసుకున్న మన్మోహన్ సింగ్ ఫెలోస్‌తో మాట్లాడి వారితో అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రగతిశీల భారత నిర్మాణం పట్ల వారు చూపుతున్న ఆసక్తి, అభిరుచిని అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆలోచనలు, విధానాలు, దేశాభివృద్ధిలో ప్రొఫెషనల్స్ పాత్ర వంటి అంశాలపై చర్చ జరిగింది. దేశవ్యాప్తంగా ప్రొఫెషనల్స్‌ను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేయడం, ఏఐపీసీని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా నాయకులు చర్చించారు. 'మన్మోహన్ సింగ్ ఫెలోస్' రెండో బ్యాచ్ కోసం దరఖాస్తుల ప్రక్రియను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. దేశ ప్రగతి, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, అభివృద్ధిపై ఆసక్తి ఉన్న యువతతో పాటు వివిధ రంగాల్లోని వృత్తిని నిపుణులు, మేధావులు ఈ ఫెలోస్ లో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు.

## దేశం నుంచి ఆశించడమే కాదు.. సేవ చేయండి: జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్



దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయగలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

"యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు" అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం యొక్క ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కిచెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో హబ్‌గా విరాజిల్లుతోందని, ముఖ్యంగా శ్రీపెరంబుదూర్-ఒరగడమ్ కారిడార్ ఆటోమొబైల్, స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల అంతర్జాతీయ కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరు, మధురై వంటి నగరాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆమె వివరించారు. ఉద్యోగినులను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా 'తిరుక్కురళ్'లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**విద్యకు ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదు**
**నవంబర్ 19 నుంచి 'రాజీవ్ యువ వికాసం ' తొలి విడత సాయం**
**ఎస్సీ గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాల వంటశాలలు**
**ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై సమీక్ష సమావేశం**
**సమీక్ష సమావేశానికి హాజరైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం, అభ్యున్నతికే ప్రజా ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని, విద్యారంగ అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి వెనుకాడబోమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద, బహుజన వర్గాల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమక్షానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరయ్యారు. సంక్షేమ పథకాల అమలు, గురుకులాల నిర్వహణ, విద్యా మౌలిక వసతులు, స్వయం ఉపాధి, స్కాలర్‌షిప్‌లు, స్టడీ సర్కిళ్లు, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత పదేళ్లలో అధికారంలో ఉన్న ప్రభుత్వం యువశక్తిని నిర్వీర్యం చేసిందని, సంక్షేమ శాఖల కార్పొరేషన్ల ద్వారా యువతకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, రాజీవ్ యువ వికాసం పథకానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించామని చెప్పారు. నవంబర్ 19 నుంచి లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్ల కోసం తొలి విడతగా రూ.లక్ష వరకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 19న రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని, రూ.లక్షలోపు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తొలి విడతలో యూనిట్లు మంజూరు చేయాలని సూచించారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను కార్యాలయాల్లోనే స్వీకరించాలని, ఎంపిక ప్రక్రియను కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

మిగతా 2 లో

## పోలీస్ స్టేషన్లలోనే గూండాల రాజ్యమా?!


**కేసీఆర్ ఇంటిపై దాడికి తెగబడ్డారు.. మాపైనా ఉసిగొల్పారు**
**ఠాణాలోనే నా పీఏ, పీఆర్‌వోలపై 15 మందితో దాడులు చేయిస్తారా?**
**ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు చేయని దౌర్భాగ్యం**
**కాంగ్రెస్ కార్యకర్తల్లా మారిన పోలీసులు.. న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం**
**వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే సర్కారు కుట్రలు**
**ఢిల్లీ వేదికగా రేవంత్ సర్కారు అరాచకాలపై భగ్గుమన్న కేటీఆర్**



రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని, పోలీస్ స్టేషన్లలోనే దాడులకు తెగబడే స్థాయికి కాంగ్రెస్ అరాచక పాలన చేరిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల చేత రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఇంటిపై వేలమంది గూండాలను పంపించి దాడి చేయించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఏకంగా పోలీస్ స్టేషన్లనే అడ్డాగా చేసుకుని హత్యాకాండకు తెరలేపిందని మండిపడ్డారు.

మంగళవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టారు.

మిగతా 3 లో



వినాయక చవితి సందర్భంగా ఎర్రవెల్లి నివాసంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ గారు శోభమ్మ దంపతులు..మనుమడు కల్వకుంట్ల హిమాన్షు రావు.

# ప్రజాబలం

16 సెప్టెంబర్ 2026 బుధవారం


## అనవసర వివాదాలతో బ్రిక్స్...

ఢిల్లీ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన అధికారిక గాలా డిన్నర్ మెనూ ప్రస్తుతం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది. ప్రపంచ దేశాల అధినేతలను ఆహ్వానించి ఇచ్చిన ఈ విందులో పూర్తిగా శాకాహార వంటకాలను మాత్రమే వడ్డించడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు ప్రారంభించారు. దేశంలో సుమారు 80 శాతం మంది మాంసాహారులే ఉన్నారంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. ఈ విందులో సాంప్రదాయ భారతీయ రుచులను ప్రతిబింబించేలా మిల్లెట్లు, వివిధ ప్రాంతీయ వెజిటేరియన్ వంటకాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రదర్శించింది. ప్రసిద్ధి చెందిన రకరకాల శాఖాహార వంటకాలతో పాటు ప్రత్యేక డిజర్ట్లను ఈ మెనూలో చేర్చారు. అయితే అంతర్జాతీయ అతిథుల కోసం ఏర్పాటు చేసిన ఈ విందులో కేవలం శాఖాహారానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడంపై రాహుల్ గాంధీ పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రికార్డు కోసం చెబుతున్నా.. 80 శాతం మంది భారతీయులు మాంసాహారులే. భారతీయ నాన్-వెజ్ ఆహారం చాలా రుచికరంగా ఉంటుంది.. నా సోదరి ప్రియాంక చేసే చోలే భటూరే లాగానే అంటూ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఒక ఫొటోను షేర్ చేస్తూ సెటైర్లు వేశారు. అంతర్జాతీయ వేదికలు , సదస్సుల సమయంలో భారతదేశపు గొప్పతనాన్ని, విభిన్న సంస్కృతులను ప్రతిబింబించేలా ఆహార మెనూ ఉన్నప్పటికీ, దీనిపై కాంగ్రెస్ పార్టీ అనవసరమైన వివాదం సృష్టిస్తోందని అధికార బీజేపీ మండిపడింది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తదితర బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బ్రిక్స్ దేశాల అధినేతలకు వడ్డించిన ఆహారంపై కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం నమ్మశక్యంగా లేదని, రుచికరమైన, పోషక విలువలు కలిగిన భారతీయ శాకాహార వంటకాలను విదేశీ అతిథులు ఎంతో ఆస్వాదించారని అంటున్నారు. దేశం గర్వించదగిన అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడంపై దృష్టి పెట్టాల్సింది పోయి, కేవలం డైనింగ్ టేబుల్ మెనూపై వివాదం రాజేయడం విపక్షాల సంకుచిత రాజకీయాలకు నిదర్శనమని కమలనాథులు విమర్శిస్తున్నారు. మరో వైపు బ్రిక్స్ దేశాల మధ్య మరింత లోతైన సహకారం అవసరమని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు రెండో, చివరి రోజు ఆయన ప్రసంగించారు. ప్రపంచ వ్యవహారాలను శక్తి ఆధారంగా నిర్దేశించే విధానం సరికాదంటూ 'బలవంతుడిదే రాజ్యం అనే తర్కం చెల్లదని, దానిని చాలా కాలం క్రితమే విస్మరించి ఉండాల్సింది' అని అన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధ, వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, తయారీ, సాంకేతిక ప్రతిభకు సంబంధించి ఐదు కార్యక్రమాలను జిన్‌పింగ్ ప్రకటించారు. కృత్రిమ మేధ రంగంలో సహకారాన్ని పెంచేందుకు బ్రిక్స్ ఏఐ ఓపెన్ సోర్స్ కమ్యూనిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ప్రత్యేక ఏఐ సదస్సులు, శిక్షణ కోర్సులు నిర్వహించాలని సూచించారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగంలో బ్రిక్స్ ప్రత్యేక ఆర్థిక మండలి భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని చైనా ప్రతిపాదించింది. వచ్చే ఏడాది బ్రిక్స్ సేవల వాణిజ్య ఫోరమ్‌ను చైనాలో నిర్వహించనున్నట్లు తెలిపింది. డిజిటల్ ఎకోసిస్టమ్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్ ద్వారా సభ్యదేశాల సమన్వయాన్ని పెంచాలని జిన్‌పింగ్ సూచించారు. సైన్స్, టెక్నాలజీలో మరింత అభివృద్ధి కోసం బ్రిక్స్ ఇంజినీర్ కల్టివేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని జిన్‌పింగ్ ప్రతిపాదించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, గ్లోబల్ సౌత్ దేశాలతో ఉన్న సన్నిహిత సంబంధాలను బ్రిక్స్ దేశాలు ఉపయోగించుకుని సరఫరా గొలుసులను పరిరక్షించాలని, సమగ్ర మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని జిన్‌పింగ్ అన్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ప్రసంగించిన జిన్‌పింగ్.. 'నియమాలు లేని ప్రపంచం ట్రాఫిక్ లైట్లు లేని కూడలి లాంటిది. అక్కడ గందరగోళం. అస్తవ్యస్త పరిస్థితులు దాదాపు ఖాయంగా ఉంటాయి' అని అన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ పాలనను సమిష్టిగా కాపాడాలని గ్లోబల్ సౌత్ దేశాలకు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తున్న పశ్చిమాసియా పరిణామాలపై బ్రిక్స్ దేశాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. ఎలాంటి అంతర్జాతీయ సమస్యనైనా సైనిక చర్యల ద్వారా పరిష్కరించలేమని పేర్కొన్నాయి. సమస్యలను పరిష్కరించేందుకు నిరంతర చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాలే ప్రధాన మార్గాలని తేల్చిచెప్పాయి. ఏకపక్ష సైనిక చర్యలకు వ్యతిరేకంగా బ్రిక్స్ దేశాలు తమ ఆందోళనను వ్యక్తం చేశాయి. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం అన్ని దేశాలు దౌత్య మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చాయి. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సమగ్ర సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. ప్రస్తుత ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా అంతర్జాతీయ సంస్థల్లో ప్రాతినిధ్యం, నిర్ణయాధికార వ్యవస్థల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాయి. భద్రతా మండలి సంస్కరణల అంశాన్ని బ్రిక్స్ సదస్సులో భారత్ మరోసారి బలంగా ప్రస్తావించింది. భారత్ నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో 'మానవాభివృద్ధే ప్రథమం.. ప్రజల సంక్షేమమే ధ్యేయం' అనే దృక్పథానికి ప్రాధాన్యం ఇచ్చారు. బ్రిక్స్ కూటమి విస్తరిస్తున్న కొద్దీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అంశాలపై మరింత దృష్టి పెట్టాలని నిర్ణయించారు. ఆర్థిక ప్రగతితో పాటు ఆరోగ్యం, ఆహార భద్రత, ఇంధన భద్రత, ప్రజల సంక్షేమం వంటి అంశాలను కూడా అభివృద్ధిలో కీలక భాగాలుగా చూడాలని డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లపైనా బ్రిక్స్ దేశాలు ఉమ్మడి వైఖరిని ప్రకటించాయి. ప్రపంచ సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం, ఆహార-ఇంధన భద్రతను పెంచడం వంటి అంశాలపై సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించాయి. అలాగే సభ్య దేశాల మధ్య స్థానిక కరెన్సీల వినియోగం ద్వారా వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, డిజిటల్ రంగంలో సహకారాన్ని మరింత పెంచడం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



**మొదటి పేజీ తరువాయి** తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని పేర్కొంటూ, హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు

తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఫౌండేషన్ సహకారంతో ఇటీవల శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించడం, అలాగే నగరంలోని కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

హైదరాబాద్ నగర పునర్నిర్మాణంలో భాగంగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై సిద్ధం చేసిన ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. మూసీ నది వెంట నైట్ ఎకానమీ కార్యకలాపాల దిశగా తీర్చిదిద్దుతున్న విషయాలను తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న చారిత్రక సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో సహకరించాలని కోరారు.

ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుత ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్టు వివరించారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ ని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. సమ్మిట్‌కు 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ప్రిన్స్ ఆగా ఖాన్-ఎ ఆసక్తిని కనబరిచి దాని ప్రాధాన్యతను అడిగి తెలుసుకున్నారు. 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, అంతర్జాతీయ విమానాశ్రయానికి 20 నిమిషాల దూరంలో నిర్మించే ఫ్యూచర్ సిటీ పూర్తిగా నెట్-జీరో సిటీగా ఉండబోతోందని ముఖ్యమంత్రి తెలిపారు.



సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని, ఇందులో దాదాపు 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ వంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని గుర్తుచేస్తూ 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు.

ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు కె. రామకృష్ణ రావు సమావేశంలో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ కి వివరించారు.

హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు ఇతర యూనివర్సిటీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడానికి అంగీకరించాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా కోరారు. పర్యాటక రంగంలో అగా ఖాన్ ఫౌండేషన్ పాత్రను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ గుర్తుచేస్తూ భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని కోరారు.

ఈ సమావేశంలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తో పాటు ఉన్నతాధికారులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**మొదటి పేజీ తరువాయి**

**గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాల వంటశాలలు**

రెసిడెన్షియల్ పాఠశాలల కోసం కేంద్రీకృత యంత్రాల వంటశాలలు ఏర్పాటు చేసే ప్రతిపాదనపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలోని ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిత్యం శుభ్రమైన, నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ గురుకుల పాఠశాలల్లో కేంద్రీకృత యంత్రాల వంటశాలలు ఏర్పాటు చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఆధునిక వంటశాలల నిర్వహణ, యంత్రాల కొనుగోలు కోసం బడ్జెట్‌లో ఇప్పటికే రూ. 25 కోట్లను కేటాయించినట్లు గుర్తుచేశారు. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాబోయే 15 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెకనైజ్డ్ కిచెన్ల ఏర్పాటు ఏ విధంగా పూర్తి చేస్తారనే దానిపై పక్కా కార్యాచరణ, స్పష్టమైన ప్రణాళికతో తమ ముందుకు రావాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. పాఠశాలల్లో ఆధునిక వంటశాలల నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు విద్యార్థుల భోజన వసతికి ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. అప్పటివరకు విద్యార్థులందరికీ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని క్రమం తప్పకుండా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత బ్రేక్ ఫాస్ట్ పథకం అమలుకు వాడుతున్న కేంద్రీకృత యంత్రాల వంటశాలల నమూనాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతపూర్ పబ్లిక్ స్కూల్, రాష్ట్రంలోని వివిధ నివాస, సంక్షేమ విద్యాసంస్థల్లో పదేళ్ల నుండి చదువు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమగ్ర డేటాబేస్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత దశాబ్ద కాలంగా ఈ పాఠశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఒక సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. పాఠశాల విద్య పూర్తి చేసుకున్న అనంతరం విద్యార్థులు ఉన్నత చదువుల్లో స్థిరపడ్డారా? ప్రతిష్టాత్మక ఉద్యోగాలు సాధించారా? లేక ఆర్థిక, సామాజిక కారణాల వల్ల మధ్యలోనే చదువును ఆపేసి డ్రాపౌట్స్‌గా మిగిలిపోయారా? ఈ విద్యాసంస్థలు అందించిన విద్య, వసతుల ద్వారా విద్యార్థుల జీవితాల్లో వచ్చిన మార్పులను అంచనా వేయడానికి "సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్" (జజుూా) తో అధ్యయనం చేయించి డిటైల్డ్ రిపోర్టు తయారు చేయించాలని తెలిపారు.

ఎస్సీ స్టడీ సర్కిళ్లపై చేసిన వ్యయం, ఎంపికైన అభ్యర్థుల సంఖ్య, వారికి అందించిన శిక్షణ, సాధించిన ఫలితాలపై ఆరా తీశారు. స్టడీ సర్కిళ్ల ద్వారా వస్తున్న ఫలితాలు, పెట్టుబడికి అనుగుణంగా వస్తున్న ప్రయోజనాలపై వివరణాత్మక అంచనా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. స్టడీ సర్కిళ్లలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా నాణ్యమైన కోచింగ్ అందించాలని సూచించారు.

సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30 డిగ్రీ కళాశాలల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టే అంశాన్ని అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఆయా కోర్సులను స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో 26 ఏకలవ్య పాఠశాలల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు అందించేలా పాఠశాలల నిర్మాణం, మౌలిక వసతులపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ సెక్రటరి విజయేంద్రబోయి, ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరి సంతోష్ , ఎస్సీ కార్పోరేషన్ వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య బట్టు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా.బీజేపీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా బచ్చు రాము.

వనపర్తి భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా బచ్చు రాము ని నియమించడం జరిగింది. వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు బచ్చు రాము జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నియమింపడం జరిగిందిఈరోజు వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ బచ్చు రాము కి నియామక పత్రాన్ని అందజేసి, జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. బచ్చు రాము వనపర్తికి ఎన్నో సేవా కార్యక్రమం చేసినందుకు డాక్టరేట్ అవార్డు మరియు సినీ ఫీల్డ్ నుంచి విజేత బుస్సా అవార్డు అందుకోవడం జరిగింది బచ్చు రాము చేసిన ఎన్నో కార్యక్రమాలు1) వనపర్తి ఆర్టీసీ బస్టాండులో మహిళలకు ఉచిత టాయిలెట్స్ కట్టించిన ఘనత బచ్చు రాముదే2) జిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించి వనపర్తి నీ రాష్ట్ర వ్యాప్తంగా చరిత్రలో మిగులుతుందని ఎన్నోదపాలుగా జిల్లా కలెక్టర్ కి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి కి మాజీ మినిస్టర్ నిరంజన్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది పర్యాటక కింద ప్రకటిస్తే దాదాపు400 కుటుంబాలు జీవనోపాధి దొరుకుతుందని ప్రకటించాలని బచ్చు రాము వినతి పత్రం ఇవ్వడం జరిగింది 3) వనపర్తి పాత బస్టాండు వెలుగులోకి తేవడం రాష్ట్ర ఆర్టీసీ జనరల్ మేనేజర్ సజ్జనార్ కి వినతిపత్రం ఇచ్చి బస్టాండులో కీలకపాత్ర పోషించిన బచ్చురాము దే ఘనత 4) వనపర్తి లో హిందూ స్మశాన వాటిక కొరకు ఎన్నోసార్లు కలెక్టర్ గారికి మినిస్టర్ కి ఎమ్మెల్యే తూడిమెగా రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది 5) అతి భయంకరమైన కరోనా సమయంలో దాదాపు పది రోజులు మున్సిపల్ కార్మికులకు మరియు పోలీస్ సిబ్బందికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ప్రజలకు అల్పాహారం ఇవ్వడం జరిగింది6) మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేతుల మీదుగా దాదాపు లక్షల రూపాయలు పెట్టి వారికి మహిళలకు చీరలు మగవారికి ప్యాంటు షర్టు ఇవ్వడం జరిగిందిఎన్నో సేవా కార్యక్రమంలో మరియు ప్రజల కొరకు ఎన్నో ఉద్యమాలు చేసి సాధించిన బచ్చు రాము కి ఇంకా ఉన్నత పదవులు రావాలని కోరుకుంటూఈ సందర్భంగా శ్రీ బచ్చు రాము గారికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. శ్రీశైలం, రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏ. సీతారాములు, ఆర్యవైశ్య యువజన సంఘం బచ్చు వెంకటేష్ సీనియర్ నాయకులు శ్రీను, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి యం. రాయన్న తదితరులు పాల్గొన్నారు

# లోక్‌భవన్‌లో పర్యావరణహిత వినాయక చవితి.





వినాయక చవితి సందర్భంగా లోక్ భవన్ లో పర్యావరణహిత ఎకో ఫ్రెండ్లీ ప్లే వినాయకుడినీ ప్రతిష్టించారు.ప్రధానహౌజ్ తో పాటు దర్బార్ హాల్ లో రెండు చోట్ల గవర్నర్ సూచన మేరకు అధికారులు మట్టితో తయారుచేసిన విగ్రహాలను పూజించారు.

సోమవారం గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, వారి సతీమణి శ్రీమతి జానకి శుక్లా లు తొలి పూజ నిర్వహించారు.

సోమవారం గవర్నర్ దంపతులు ఖైరతాబాద్ మహాగణపతి సందర్శించి విఘ్నేశ్వరుడికి తొలి పూజ నిర్వహించారు.

# గాంధీ భవన్ లో ఘనంగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ 42వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ అఖిల భారత మహిళా కాంగ్రెస్ 42వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారంనాడు గాంధీ భవన్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళా కాంగ్రెస్ నాయకులకు, అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేసారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ గతంలో మహిళల కోసం రజియా సుల్తానా రుద్రమదేవి, సరోజిని నాయుడు ఇంద్ర గాంధీ ఎంతోమంది వీర మహిళలు మహిళల అభివృద్ధి కోసం పోరాడారని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి మహిళా శక్తిని చాటారని అన్నారు. నేటి మహిళలు నారి శక్తిని స్ఫూర్తిగా తీసుకొని మహిళా శక్తి చాటాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ప్రోత్సహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. మహిళా సాధికారత రాష్ట్ర భవిష్యత్తుగా ప్రతి ఒక్క మహిళ జీవితాలలో వెలుగులో నింపుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళా పారిశ్రామికవేత్తలుగా వ్యాపారంలో రాణించి తమ ప్రతిభతో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తులో భాగస్వాములు కావాలని మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ భాగస్వామ్యంతో మహిళా శక్తి పెట్రోల్ బంకులు ఆర్టీసీ డ్రైవర్లుగా ఓనర్లుగా మహిళా క్యాంటీన్లను మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. రేవంతన్న ప్రభుత్వం రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా అభ్యర్థులను గెలిపించే దిశగా మహిళా కాంగ్రెస్ ముందుంటుందని ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు.



టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో మహిళల రాజకీయ మరియు సామాజిక సాధికారతను ప్రోత్సహించడానికి మహిళా కాంగ్రెస్ ను 1940లో స్థాపించబడింది. మహిళా కాంగ్రెస్ ఎల్లప్పుడూ మహిళలకు బలమైన గొంతుకగా నిలుస్తూ, సమానత్వం, న్యాయం మరియు మహిళల సాధికారత, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ, సమాజంలోని ప్రతి రంగంలో వారి గళం వినిపించేలా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారి క్రియాశీల భాగస్వామ్యాన్ని సమర్థించడం జరుగుతుందని అన్నారు.

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆశయ సాధన, మహిళల సంపూర్ణ సాధికారతే లక్ష్యంగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తూ మహిళా హక్కుల పరిరక్షణకు, సమానత్వ సాధనకు మనమందరం కలిసి పని చేద్దాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్ర మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రామహిళా కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాధికారత కోసం పోరాడుతోంది. ధైర్యం మరియు ఆత్మవిశ్వాసంతో ప్రజాస్వామ్యంలో, నాయకత్వంలో పాల్గొనాలని లక్షలాది మంది మహిళలకు మహిళా కాంగ్రెస్ స్ఫూర్తినిస్తూ ఉంటుందని అన్నారు.

రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా మహిళల ఆకాంక్షలకు, శక్తికి ప్రతిరూపంగా నిలుస్తూ, అఖిల భారత మహిళా కాంగ్రెస్ (AIMC)కు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. భారత జాతీయ కాంగ్రెస్ మాజీ జాతీయ అధ్యక్షుడిగా, రాహుల్ గాంధీ

# ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ కల్చరల్ సెంటర్‌లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

జూబ్లీహిల్స్ రోడ్ నెం 10లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ కల్చరల్ సెంటర్(ఎంఎంసీసీసీ)లో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.. క్లబ్ అధ్యక్షుడు ఎనుగాల పెద్దిరెడ్డి, సెక్రటరీ రాగిడి లక్షా?మరెడ్డి, ఫౌండర్ ప్రెసిడెంట్ భూపాల్‌రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి పండుగను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా కార్యదర్శి లక్షా?మరెడ్డి తెలిపారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ఈ పూజల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో అలరించాయి.

# బీఆర్ఎస్ నేతలు ఢిల్లీలో మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది

## చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి లోక్‌సభ సభ్యులు



బీఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను, ముఖ్యంగా దళితులు, బలహీన వర్గాలను తీవ్రంగా అవమానించారు.

అసెంబ్లీ సమావేశాల సమయంలో నల్ల టీషర్టులు ధరించి నినాదాలతో సభను అడ్డుకునే ప్రయత్నం చేయడం, పోలీసుల విధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదు. అసెంబ్లీ సమావేశాలను అడ్డుకోవాలంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన పార్టీ శ్రేణులకు ముందుగానే పిలుపునివ్వడం వారి అసలు ఉద్దేశాన్ని స్పష్టం చేస్తోంది.

ఈ రోజు బీఆర్ఎస్ నేతలు ఢిల్లీలో మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. తెలంగాణలో వారి పాలనలో జరిగిన ఘటనలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేసే తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మరు. ప్రజలను రెచ్చగొట్టడం, అసెంబ్లీని అడ్డుకోవడం కాకుండా గతంలో తమ పాలనలో జరిగిన తప్పులకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి.

# ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 15, 2026: బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లి"ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం"లికు దరఖాస్తుల స్వీకరణ గడువును 2026 సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు తెలిపారు.

రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1.19 లక్షల మంది అర్హులైన బీసీ మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లను 100 శాతం సబ్సిడీపై అందించనున్నట్లు మంత్రి తెలిపారు.

ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 2026 సెప్టెంబర్ 30వ తేదీలోగా ౹+ూదీవీమీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు విజ్ఞప్తి చేశారు.బీసీ మహిళలకు ఇంటి నుంచే స్వయం ఉపాధి పొందే అవకాశాలను కల్పించడం, తద్వారా వారి కుటుంబాల ఆదాయాన్ని పెంపొందించి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని మంత్రి తెలిపారు.పథకానికి సంబంధించిన సమాచారం అర్హులైన ప్రతి మహిళకు చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన వారందరూ గడువులోగా దరఖాస్తు చేసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు.

# పోలీస్ స్టేషన్లలోనే గూండాల రాజ్యమా?!

మొదటి పేజీ తరువాయి

ఠాణాలో దాడి చేసింది పోలీసులా? గూండాలా?

కేసీఆర్ ఇంటిపై దాడిని అడ్డుకునేందుకు వెళ్లిన తమను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, అక్కడ కూడా తమపైకి గూండాలను ఉసిగొల్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ దుర్మార్గం చాలదన్నట్లు, నిన్న విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి తన పీఆర్వో మహేష్ ముదిరాజ్, పీఏ మహేందర్ రెడ్డిలపై ఏకంగా 15 మందితో దాడి చేయించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పోలీస్ స్టేషన్ లోపలే మఫ్టీలో వచ్చి దాడి చేసిన ఆ 15 మంది గూండాలా? లేక పోలీసులా? అనేది తేలాలి" అని డిమాండ్ చేశారు. బాధితుల తరఫున ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్లి ఐదు గంటల పాటు నిలదీసి జీరో ఎఫ్ఐఆర్ చేయమన్నా పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేని అత్యంత ఘోరమైన, దిగజారిన పరిస్థితులు నేడు తెలంగాణలో నెలకొన్నాయని విమర్శించారు.

పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా మారారు.. న్యాయస్థానాల్లో తేల్చుకుంటాం

తెలంగాణలో పోలీస్ శాఖ అధికార పార్టీ తొత్తుగా మారి, కాంగ్రెస్ కార్యకర్తల కంటే హీనంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఠాణాలోనే దాడులు చేస్తున్న దుండగులకు పోలీసులు వత్తాసు పలుకుతూ రక్షణగా నిలుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థను నమ్ముకుంటే న్యాయం జరగదని ప్రజలకు, తమకు పూర్తిగా అర్థమైందని.. అందుకే ఈ దాడులు, పోలీసుల తీరుపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నామని స్పష్టం చేశారు. కోర్టుల్లో తమకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్న పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తాము ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే, ప్రజలకు సమాధానం చెప్పుకోలేక నిరాశ, నిస్పృహలతోనే రోజుకో అంశాన్ని తెరపైకి తెస్తూ 'అటెన్షన్ డైవర్షన్' రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే భౌతిక దాడులకు దిగుతోందని, ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ భయపడే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ప్రజా క్షేత్రంలోనే ఈ అరాచక సర్కారుకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తేల్చిచెప్పారు.

# శ్రీవారికి లాంఛనంగా పట్టువస్త్రాలు సమర్పించడం నా అదృష్టం: సీఎం చంద్రబాబు



తిరుమలలోని క్రమశిక్షణతో కూడిన, పారదర్శకమైన ఆలయ నిర్వహణ దేశంలోని ఇతర దేవాలయాలకు ఒక స్ఫూర్తి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించే ఈ పవిత్ర కార్యం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు.

కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న చంద్రబాబు, తొలుత బేడీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, మంగళ వాయిద్యాల నడుమ పట్టువస్త్రాలను శిరస్సుపై ఉంచుకుని శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. స్వామివారికి వస్త్రాలు సమర్పించి, దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత, ఆలయ పండితులు ముఖ్యమంత్రికి, ఆయన కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనాలు అందించగా, అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు కురిసి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుడిని ప్రార్థించాను. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా, భారత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలవాలని కోరుకున్నాను" అని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువులకు కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామిపై అపారమైన విశ్వాసం ఉందని చంద్రబాబు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఉన్న హిందువులు ఒక్కసారైనా శ్రీవారిని దర్శించుకోవాలని కోరుకుంటారని.. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఆలయాన్ని చక్కగా నిర్వహిస్తున్న టీటీడీ పాలకమండలిని, అధికారులను అభినందిస్తున్నానని తెలిపారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. ఈ గొప్ప సంప్రదాయాన్ని, సంస్కృతిని భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, ఇతర బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి: కేటీఆర్

**ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు**

**30 శాతం కమిషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి**

**బేషరతుగా క్షమాపణ చెప్పి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను జాబితా నుంచి తొలగించాలి.**

**ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు.. భూ హారతి'**

**అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలి**

**ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు**

**రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. అన్ని అక్రమాలు వెలుగులోకి తెస్తాం**

22ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి దోపిడీకి పాల్పడుతున్నారని, 30 శాతం కమిషన్ల కోసం చేస్తున్న చిల్లర ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బయలుదేరిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని ఆశించామని, అయితే రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని కేటీఆర్ అన్నారు. "తప్పు చేసింది అధికారులు కాదు.. ప్రభుత్వమే. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదు" అని అన్నారు. ప్రజలు తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని బేషరతుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ధరణి రక్షణ కవచం

ధరణి వ్యవస్థ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఉండేదని కేటీఆర్ పేర్కొన్నారు. యజమాని వేలిముద్ర లేకుండా ఆస్తి బదిలీ చేయడం సాధ్యం కాని విధంగా భద్రత ఉండేదన్నారు. ప్రస్తుతం యజమానులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళ్తున్నాయని ఆరోపించారు. "ఇది భూభారతి కాదు.. భూ హారతి" అని వ్యాఖ్యానించారు. అన్ని అడ్డగోలు చర్యలను నిలిపివేసి, ప్రజల యాజమాన్య హక్కులకు రక్షణ కల్పించేలా యథాతథ పరిస్థితిని పునరుద్ధరించాలని కోరారు.

అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలి

అసైన్డ్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి, వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని అన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలిచ్చే పేరుతో ముందుగానే ఒప్పందాలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం వెనుక అక్రమాలు ఉన్నాయన్న తమ ఆరోపణలు భవిష్యత్తులో వెలుగులోకి వస్తాయని అన్నారు. "రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. తప్పు చేసిన వారిని వదిలిపెట్టం" అని పేర్కొన్నారు.

ప్రధాన ప్రతిపక్షాన్ని సభ నుంచి బయటకు పంపారు

ప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా నిరసన తెలిపే హక్కు తమకుందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు అనని మాటలను అంటగట్టి, సభ నుంచి బయటకు పంపారని ఆరోపించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అంశాల నుంచి తప్పించుకునేందుకే తమను సస్పెండ్ చేసిందన్నారు.

"సస్పెండ్ చేసినప్పటికీ మేము ప్రజల్లోనే ఉన్నాం. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూనే ఉంటాం. 22ఏ అంశమైనా, ప్రజల భూముల సమస్యలైనా ప్రజల మధ్యకు తీసుకెళ్తాం" అని



కేటీఆర్ అన్నారు.

22ఏపై న్యాయ విచారణకు స్వాగతం

22ఏ వ్యవహారంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిగితే అందరికీ మంచిదేనని కేటీఆర్ అన్నారు. "తప్పు చేసింది ప్రభుత్వం.. శిక్ష అనుభవిస్తున్నది ప్రజలు" అని వ్యాఖ్యానించారు. నిషేధిత జాబితాలో ఆస్తులను చేర్చడం ద్వారా ప్రజల యాజమాన్య హక్కులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇవాళ తప్పించుకున్నా రేపు తప్పించుకోలేరని హెచ్చరించారు.

పోలీసులపై నమ్మకం లేదు.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

ప్రతిపక్ష నేత కేసీఆర్ ఇంటిపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కంటే హీనంగా పనిచేస్తున్నారని విమర్శించారు.

"పోలీసులను నమ్ముకుంటే న్యాయం దొరకదనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నాం. న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం దొరుకుతుందని ఆశిస్తున్నాం" అని కేటీఆర్ అన్నారు.

కామన్ సివిల్ కోడ్‌పై ఇప్పుడే నిర్ణయం చెప్పాల్సిన అవసరం లేదని, అలాంటి ప్రతిపాదన వచ్చినప్పుడు పార్టీ నాయకత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు.

## స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ఉద్యోగులకు కొత్త బాధ్యతలు.

విజయవాడ, సెప్టెంబర్ 15, ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ వసతి గృహాల్లో కేర్ టేకర్లను నియమించనుంది. మొత్తం వి222 మందిని విద్యార్థుల సంరక్షణ కోసం నియామకం చేపట్టనుంది. ఈ హాస్టల్స్‌లో కేర్ టేకర్లుగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98 మంది మహిళా పోలీసులు, 124 మంది వీఆర్ఏలను నియమించాలని నిర్ణయించారు. త్వరలోనే వీరిని ఈ కేర్ టేకర్ పోస్టుల్లో నియమించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల సంరక్షణ కేర్ టేకర్లను నియమించనుంది. రాష్ట్రవ్యాప్తంగా కేర్ టేకర్లనుగా స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98మహిళా పోలీసులు, 124మంది వీఆర్ఏలను నియమించాలని నిర్ణయించింది. ఈ కేర్ టేకర్ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తున్నారో ఇప్పటికే స్వర్ణ సచివాలయ అధికారులు బీసీ సంక్షేమశాఖ అధికారులకు నివేదిక పంపించారు. ప్రస్తుతం ఈ ఉద్యోగులంతా సర్ ప్రక్రియలో ఉన్నారు.. ఆ బాధ్యతలు ముగియగానే వసతి గృహాల్లో కేర్ టేకర్ విధుల్లో చేరనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 993 వసతి గృహాల్లో 85 వేల మంది విద్యార్థులు ఉంటున్నారు. వీటిలో 400కుపైగా హాస్టళ్లలో వార్డెన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వార్డెన్లకు రెండు, మూడు హాస్టళ్లకు ఇంఛార్జ్‌లుగా నియమించారు. ఈ సమస్యను గమనించిన ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా 222 మంది కేర్ టేకర్లను నియమించాలని నిర్ణయం తీసుకుంది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల మహిళా పోలీసులు, వీఆర్ఏలు వార్డెన్ విధుల్ని నిర్వహిస్తారు. వసతి గృహాల్లో రోజూ మూడు పూటల విద్యార్థులకు అందుబాటులో ఉటంటారు.. వారందిరి పరిరక్షణ బాధ్యతల్ని కేర్ టేకర్లుగా వీరే నిర్వర్తించనున్నారు.హాస్టళ్లలో విద్యార్థులకు చిన్న చిన్న ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాల్ని ప్రభుత్వం సమకూరుస్తోంది. హ్యాంగర్లు, డ్రైయింగ్ హ్యాంగర్లు, బాత్‌రూంలో అవసరమైన వస్తువుల్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని కోసం జిల్లా కలెక్టర్లకు రూ.4.95 కోట్ల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి. అలాగే హాస్టల్స్‌లోకి దోమలు రాకుండా మస్కిటో ప్రూఫింగ్ ఏర్పాటు చేయిస్తోంది.. పారిశుద్ధ్య నిర్వహణకు శానిటేషన్ కిట్లు కూడా అందిస్తున్నారు. మొత్తం 16 జిల్లాలోని 130 హాస్టళ్ల పరిధిలో రూ.16.55 కోట్లు వెచ్చించి మరమ్మతులు చేయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 164 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ఆదేశాలిచ్చింది. ఏపీపీఎస్సీ ద్వారా తొలిసారి అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేయనున్నారు. అకడమిక్ పనితీరు, ఉన్నత విద్యాభ్యాసం, సర్వీసు అనుభవం, గ్రాడ్యుయేషన్ తర్వాత సీనియారిటీ ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన నియామకాలు చేపడతారు. ఈ మేరకు వ్యవసాయశాఖ ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు

## జగన్ మైండ్ గేమ్ స్టార్ట్...

నెల్లూరు, సెప్టెంబర్ 15, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న పిలుపులు, వేస్తున్న పావులు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా మెగా డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆయన సాగిస్తున్న సుదీర్ఘ పోరాటంలో.. అనూహ్యంగా అధికార కూటమిలోని బీజేపీ, జనసేన పార్టీలను లక్ష్యంగా చేసుకోవడం పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ప్రభుత్వం ఎన్ని రకాల వివరణలు ఇచ్చినా, గణాంకాలు ముందుంచినా డీఎస్సీపై తన ఆరోపణలకే కట్టుబడి ఉన్న జగన్.. ఈ క్రమంలో టీడీపీతో సాగుతున్న కూటమి నుంచి బీజేపీ, జనసేన తక్షణమే బయటకు రావాలి అని డిమాండ్ చేయడం వెనుక ఎలాంటి వ్యూహం ఉందనేది ఆసక్తికరంగా మారింది.గత కొన్నేళ్లుగా కేంద్రంలోని బీజేపీ పెద్దలతో జగన్‌కు ఉన్న సాన్నిహిత్యం బహిరంగ రహస్యమే. గతంలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు కానీ, ప్రతిపక్షంలోకి వచ్చాక కానీ ఆయన కేంద్ర ప్రభుత్వంపై లేదా ప్రధాని మోదీపై నేరుగా విమర్శలు చేసిన దాఖలాలు లేవు. అలాంటి జగన్, ఇప్పుడు టీడీపీ నేతృత్వంలోని కూటమి నుంచి బీజేపీ, జనసేన వైదొలగాలని గొంతు ఎత్తడం వెనుక ప్రధానంగా కూటమి ఐక్యతను దెబ్బతీసే పెద్ద వ్యూహం దాగి ఉందనేది పొలిటికల్ ఎనలిస్ట్‌ల ప్రాథమిక అంచనా. 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్లే వైఎస్ఆర్‌సీపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు లేదా భవిష్యత్ సమరాల నాటికి ఈ బంధంలో చీలికలు తెస్తే తప్ప, రాజకీయంగా కోలుకోవడం కష్టమనే ఆలోచనతోనే జగన్ ఈ డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నారని భావించవచ్చు.డీఎస్సీ వివాదాన్ని కేవలం విద్యాశాఖ , టీడీపీ ప్రభుత్వ వైఫల్యంగా మాత్రమే కాకుండా, మొత్తం కూటమి ప్రభుత్వ నైతిక వైఫల్యంగా చిత్రించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని మండిపడుతున్న ఆయన, ఈ పాపంలో బీజేపీ, జనసేనలు కూడా భాగస్వాములు కాకూడదంటే వెంటనే బయటకు రావాలని నైతిక ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి భాగస్వామ్య పక్షాల్లో అంతర్గత అనుమానాలను, విభేదాలను రేకెత్తించడం ద్వారా టీడీపీని ఒంటరిని చేయాలనేది జగన్ వ్యూహంలో భాగం. ఇటీవల కాక్రోచ్ కామెంట్స్, పోరాట వ్యూహాలపై జగన్ మాట్లాడిన తీరును చూస్తే.. ఇది కేవలం కూటమిని విచ్ఛిన్నం చేసే వ్యూహమే కాకుండా, రాబోయే రోజుల్లో కేంద్రంలోని బీజేపీపై కూడా పూర్తిస్థాయిలో వ్యతిరేక గళం విప్పడానికి ఇస్తున్న ముందస్తు సంకేతామా అనే కోణంలోనూ విశ్లేషణలు సాగుతున్నాయి. ఇన్నాళ్లూ కేంద్రంతో మైత్రిని కొనసాగించినా తమకు దక్కిన రాజకీయ ప్రయోజనం ఏమీ లేదని, ప్రతిపక్షంగా నిలదొక్కుకోవాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒకేసారి విరుచుకుపడటమే ఏకైక మార్గమని



వైఎస్ఆర్‌సీపీ భావిస్తూ ఉండవచ్చు.ఈ విమర్శలు ఫలిస్తాయా అంటే ఆచరణలో అది సాధ్యపడేలా కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన, కేంద్రంలోని బీజేపీ నాయకత్వం టీడీపీతో అత్యంత బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాయి. జగన్ చేస్తున్న ఈ డిమాండ్లను కూటమి నేతలు తేలిగ్గా కొట్టిపారేస్తున్నారు. తన సొంత రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, క్యాడర్‌లో ఉత్సాహం నింపడానికి జగన్ ఆడుతున్న మైండ్ గేమ్ ఇది తప్ప, దీనివల్ల కూటమి విచ్ఛిన్నమయ్యే అవకాశం శూన్యమని అధికార పక్షం కౌంటర్ ఇస్తోంది. డీఎస్సీ అక్రమాల నెపంతో కూటమి పునాదులను కదిలించేందుకు జగన్ చేస్తున్న ఈ ప్రయత్నం ఏపీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుందో లేక కేవలం ఒక రాజకీయ ప్రకటనగానే మిగిలిపోతుందో వేచి చూడాలి.

## వైసీపీకి భీమిలి టెన్షన్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 15, భీమిలి వైసీపీ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు ఆ పార్టీని వీడటం పొలిటికల్ ఈక్వేషన్స్‌ను మార్చేస్తుంది. గ్రేటర్ విశాఖ పరిధిలో ఉన్న భీమిలి రాజకీయంగా చాలా ప్రాముఖ్యత ఉన్న నియోజకవర్గం. ఈ సెగ్మెంట్‌లో పట్టు పెంచుకోవాలని వైసీపీ ఆవిర్భావం నుంచి ఎన్నో ప్రయోగాలు చేస్తూ వస్తుంది. ఒక్క 2019లో పార్టీ వేవ్ వచ్చినప్పుడు మినహా.. 2014, 2024లో రెండుసార్లు ఫ్యాన్ పార్టీ ఇక్కడ ఓడిపోయింది. అయితే ఇప్పుడు చిన్న శ్రీను తర్వాత భీమిలిలో వైసీపీకి పెద్దదిక్కెవరు అనేది బిగ్ క్వశ్చన్ మార్క్‌గా మారింది. పార్టీ, క్యాడర్ లీడర్లను ముందుండి నడిపించడమే కాకుండా..చిన్న శ్రీను ప్లేస్‌ను రీప్లేస్ చేసే లీడర్ ఎవరు.? మళ్లీ కొత్త నేతను తెరపైకి తెస్తారా.? విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌ను వైసీపీ అధిష్టానం భీమిలికి షిఫ్ట్ చేస్తుందా అనేది చర్చనీయాంశంగా మారింది.కొత్త చట్టాలను పరిశీలించండివిశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది. టీడీపీ ఆవిర్భవించిన తర్వాత ఇప్పటిదాకా పది సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే భీమిలిలో టీడీపీ ఏడు సార్లు గెలిచింది. కాంగ్రెస్ ప్రజారాజ్యం, వైసీపీ ఒక్కోసారి గెలిచాయి. ఇక భీమిలిలో 2019లో వైసీపీ గెలిచినా రాజకీయంగా పట్టు సాధించలేకపోయింది. మూడు వర్గాలు ఆరు గ్రూపులు అన్నట్లుగా అంతర్గత కుమ్ములాటలతో సరిపెట్టారు. మరోవైపు భీమిలీ వైసీపీ నాయకత్వ బాధ్యతలు ఎవరికి ఇచ్చినా వారు తప్పుకోవడం నెగెటివ్ సెంటిమెంట్‌గా టాక్ నడుస్తోంది. దాంతో విశాఖ జిల్లాలో రాజకీయంగా ఎంతో కీలకమైన ఈ నియోజకవర్గంలో వైసీపీ ఇప్పుడు అయోమయంలో పడిపోయినట్లు అవుతోంది.భీమిలి ఇంచార్జ్‌గా 2024 డిసెంబర్‌లో చిన్న శ్రీనుకు బాధ్యతలు అప్పగించింది వైసీపీ అధినాయకత్వం. దాదాపుగా రెండేళ్ల పాటు ఆయన పార్టీ బాధ్యతలను చూస్తూ వచ్చారు. అంగబలం అర్ధ బలం ఉండటంతో పాటు బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో ఆయన భీమిలిలో వైసీపీని పటిష్టం చేసేందుకు ఎంతో కొంత శ్రమించారు. ఆయనే 2029 ఎన్నికల్లో భీమిలి నుంచి ఎమ్మెల్యేగా వైసీపీ తరఫున చేస్తారని అంతా అనుకున్నారు. కానీ స్థానిక ఎన్నికల ముందే ఆయన సడెన్‌గా ఫ్యాన్ నీడ నుంచి బయటకు వచ్చి సైకిలెక్కేశారు. దాంతో లోకల్ ఫైట్ దూసుకొస్తున్న వేళ వైసీపీ ఇక్కడ నాయకత్వ లేమితో సతమతమవుతోంది. వైసీపీ గడచిన మూడు ఎన్నికల్లో ఇద్దరికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చింది. అందులో 2014లో వైసీపీ నుంచి పోటీ చేసిన కర్రి రాము అయితే అప్పట్లో ఓడిపోగానే వైసీపీకి రాజీనామా చేశారు.రాజకీయ వార్తలు చదవండి2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన అవంతి శ్రీనివాస్ భీమిలి నుంచి పోటీ చేసి గెలిచి మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో కూడా ఆయనే పోటీ చేశారు. తీరా ఓటమి చెందగానే పార్టీకి రాజీనామా చేశారు. ఆయన ప్లేస్‌లో చిన్న శ్రీనును ఇంచార్జ్‌గా పెడితే..సరిగ్గా స్థానిక ఎన్నికల వేళ ఆయన సైకిల్ ఎక్కేయడంతో వైసీపీ క్యాడర్ ఆందోళన చెందుతోంది. లోకల్ బాడీస్‌లో ఏకగ్రీవాలు జరగనిచ్చే ముచ్చటే లేదని వైసీపీ అంటోంది. కానీ భీమిలీ సీటులో ఆ పార్టీకి ఇంచార్జే లేదు. ఒకవేళ ఇప్పటికిప్పుడు ఎవరిని తెచ్చిపెట్టినా కూడా ఆయన అందరికీ పరిచయం అయ్యేలోపే స్థానిక ఎన్నికల అయిపోతాయని అంటున్నారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన అన్ని విధాలుగా రాజకీయంగా పట్టు బిగించారు. దానికి తోడు భీమిలిలో జనసేన, టీడీపీ రెండూ కూడా బలంగా ఉన్నాయి. భీమిలి ఇంచార్జ్ విషయంలో వైసీపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి

## ఆరు లైన్లు రహదారి అడుగులు

గుంటూరు, సెప్టెంబర్ 15, తెలుగు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన రహదారుల్లో నేషనల్ హైవే 65 ఒకటి. తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లే కీలకమార్గాల్లో ఒకటైన ఈ హైదరాబాద్- విజయవాడ మధ్య రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు కేంద్ర రహదారి, రవాణా శాఖ కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా ఎన్‌హెచ్-65 రహదారిని 6 వరుసలుగా విస్తరించేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించింది. ఈ విస్తరణ ప్రాజెక్టులో భాగంగా నల్గొండ జిల్లా పరిధిలోని 62.20 కిలోమీటర్ల నుంచి 126.800 కిమీ వరకు రహదారిని విస్తరించనున్నారు. ఇందుకోసం జాతీయ రహదారుల చట్టం-1956లోని సెక్షన్ 3ఏ(1) కింద కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది.నేషనల్ హైవే 65 రోడ్డు విస్తరణ పనుల కోసం నల్గొండ జిల్లాలోని చిట్యాల, కట్టంగూర్, నార్కెట్‌పల్లి, నకిరేకల్, కేతేపల్లి మండలాల పరిధిలో భూసేకరణ చేయనున్నారు. వీటిలోని వెలిమినేడు, వట్టిమర్తి, చిట్యాల, నార్కెట్‌పల్లి, యల్లారెడ్డిగూడెం, చెరువుగట్టు, పామనగుండ్ల, దుగ్నేవల్లి, అయిటిపాముల, చందంపల్లి, నకిరేకల్, కొర్లపహాడ్, ఇనుపాముల గ్రామాల పరిధిలోని 70 సర్వే నంబర్ల నుంచి మొత్తం 6.32 హెక్టార్ల వ్యవసాయ, వ్యవసాయేతర భూములను ఈ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం సేకరించనుంది.ప్రభుత్వం జారీ చేసిన ఈ భూసేకరణ నోటిఫికేషన్‌పై ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉన్న భూఉజమానులు లేదా సంబంధిత వ్యక్తులు 21 రోజుల్లోగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి (ఖీఆా)కి నివేదించుకోవాలని అందులో సూచించారు. వచ్చిన అభ్యంతరాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన తరువాత అధికారులు ల్యాండ్ అక్విజిషన్ ప్రాజెక్టుకు సంబంధించిన తుది నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారని తెలుస్తోంది. హైదరాబాద్- విజయవాడ రూట్ 6 లేన్లుగా విస్తరిస్తే ముఖ్యంగా పండుగ సమయాల్లో ఏర్పడే భారీ రద్దీని కొంతమేర నియంత్రించే అవకాశం ఉంటుంది.

## విజయవాడ బస్టాండ్లో పేలుడు పదార్థాలు

విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్లో భారీగా పేలుడు పదార్థాలను కృష్ణలంక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 46 జిలెటిన్ స్టిక్స్, 50 డిటోనేటర్లను గుర్తించారు. వీటి బరువు సుమారు ఐదు కిలోలుగా పోలీసులు అంచనా వేస్తున్నారు. ఓ ప్రయాణికుడు బ్యాగ్ తీసుకొచ్చి వదిలేసి వెళ్లినట్లు సమాచారం తెలుస్తుంది. ప్రయాణికుల సమాచారంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ఆపరేషన్ సిందూర్

## వెలుగులోకి.. సంచలన నిజాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఏం జరిగింది.. పాకిస్తాన్ లో ఉగ్రవాద స్థావరాలు నిజంగా నేలమట్టమయ్యాయా.. ఇందులో ఎంతవరకు నిజం ఉంది.. ఇప్పటివరకు ఈ ప్రశ్నలే కొన్ని రకాల మీడియా సంస్థలు.. కొన్ని రకాల వ్యక్తులు లేవనెత్తారు.

వారందరి నోర్లు మూతపడే విధంగా ఒక కీలక నివేదిక బయటకు వచ్చింది. అందులో సంచలన నిజాలు వెలుగు చూశాయి.ఆపరేషన్ సిందూర్ జరుగుతున్నప్పుడు పాకిస్తాన్ మీద భారత్ శివతాండవం చేసింది. ఈ ఆధారాలను కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. భారత వైమానిక దళం సంచలన విషయాలను బయటపెట్టింది. గత ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ మే 6 నుంచి 7 తేదీలలో ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టింది. పాకిస్తాన్ ఆక్రమించిన జమ్ము కాశ్మీర్ లోని 9 ఉగ్రవాద స్థావరాలను భారత లక్ష్యంగా చేసుకుంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మనదేశంలోని సైనిక.. పౌర ప్రాంతాలపై దాడులకు ప్రయత్నించింది. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్తాన్ సైనిక స్థావరాలపై వరుస దాడులు చేసింది.భారత వైమానిక దళం అందించిన నివేదిక ప్రకారం పాకిస్తాన్.. మనదేశంలోని పౌరులు నివసించే ప్రాంతాలు.. మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని డ్రోన్లు.. వైమానిక దాడులకు ప్రయత్నించింది. దీనిని భారత వైమానిక దళం సమర్థవంతంగా తీసుకొట్టింది.. పాకిస్తాన్ దేశంలోని నూర్ ఖాన్, రహీం యార్ ఖాన్, జాకో బాబాద్ వైమానిక స్థావరాలతో పాటు.. అనేకమైన కీలక స్థావరాల మీద దాడులు చేసింది. ఈ దాడులలో హ్యాంగర్లు.. రన్వేలు పనికిరాకుండా పోయాయి. ఈ దాడులలో పాకిస్తాన్ దేశానికి చెందిన ఎఫ్ 16 యుద్ధ విమానాలు.. ఒక ఎ ఇ డబ్ల్యుడ విమానం.. 30 దేశానికి చెందిన అకిన్సీ, టీబీ 2 తరగతికి చెందిన పలు మానవ రహిత కాంబాట్ ఏరియల్ వెహికల్స్ దెబ్బతిన్నాయని వివరించింది. పాకిస్తాన్ సైన్యం చెందిన పలువురు చనిపోయినట్టు పేర్కొంది.భారత్ చేసిన దాడులలో పాకిస్థాన్ వైమానిక రక్షణ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. ఈ దేశానికి చెందిన రాడార్లు.. కమాండ్ కంట్రోల్ సెంటర్లు దెబ్బతిన్నాయి. చక్లాలా.. రహీం యార్కన్.. సుక్కుర్.. మరీద్.. సర్ గోదా.. జూకో బాబాద్.. బోలారి ప్రాంతాలలో కీలకమైన వైమానిక రక్షణ కేంద్రాలను ఇండియన్ ఎయిర్ఫోర్స్ లక్ష్యంగా చేసుకుంది. చక్లా ప్రాంతంలో పాకిస్తాన్ ఎయిర్ ఫోర్స్.. ఎయిర్ డిఫెన్స్ కమాండ్ ప్రధాన కార్యాలయం ఉందని ఈ సందర్భంగా భారత ఎయిర్ ఫోర్స్ గుర్తించింది.

మొత్తంగా ఆరు రాడార్లు.. రెండు ఉపరితలం నుంచి ఇంకా గన తలానికి ప్రయోగించే గైడ్ వెపన్స్ వంటి ప్రాంతాలపై భారత్ దాడులు చేసింది. అంతేకాదు ఎస్ 400 ఎయిర్ డిఫరెన్స్ సిస్టం ద్వారా సుమారు 314 ఎవి దూరంలో ఉన్న పాకిస్తాన్ దేశానికి చెందిన ఒక ప్రత్యేకమైన మిషన్ విమానాన్ని భారత్ పడగొట్టింది అదే కాదు ఈ సంఘటన ప్రపంచంలోనే అత్యంత దూరం నుంచి జరిగిన సర్ఫేస్ టు ఎయిర్ కిల్ అని భారత ప్రకటించింది.. నేల కూలిపోయిన పాకిస్తాన్ విమానం ఏ కేటగిరికి చెందిన మాత్రం భారత వైమానిక దళం వివరించలేదు.

# గన్నవరం సీఐ ఆరోపణలు కలకలం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15, (న్యూస్ పల్స్) కృష్ణా జిల్లా గన్నవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివ ప్రసాద్ తీరుపై తెలుగుదేశం పార్టీ కార్యకర్త తీవ్ర ఆరోపణలు చేస్తూ విడుదల చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 2024లో గన్నవరం సీఐగా బాధ్యతలు స్వీకరించిన శివ ప్రసాద్, పేద ప్రజల రక్తాన్ని పిండే జలగలా వ్యవహరిస్తూ కోట్లాది రూపాయల లంచాలు ఆర్జించారని ఆరోపించారు. గన్నవరం తెలుగు యువత ఉపాధ్యక్షుడు తాతేపాముల నాగయ్య రుషి ఆ వీడియోలో పలు విషయాలు వెల్లడించారు. సూరంపల్లి గ్రామానికి చెందిన మహిళలు ఫోర్జరీ సంతకం కేసు విషయమై పోలీస్ స్టేషన్‌కు వెళితే, వారిపై బెదిరింపులకు దిగి, ఎదుటి వర్గం నుంచి డబ్బులు తీసుకుని మహిళలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. గంజాయి అమ్మకాలు, రవాణా విచ్చలవిడిగా జరుగుతున్నా సీఐ పెద్దగా కేసులు నమోదు చేయడం లేదని, చిన్నచిన్న కేసులు తప్ప ప్రధాన సూత్రధారులను పట్టుకోవడం లేదని టీడీపీ కార్యకర్త ఆరోపించారు. గన్నవరం, కాకినాడల్లో ఇళ్లు నిర్మించుకోవడానికి ఆత్కూరుకు చెందిన ఒక వ్యక్తి నుంచి నిర్మాణ సామగ్రి, డబ్బుల రూపంలో భారీగా వసూలు చేశారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. అలాగే చిక్కవరం గ్రామంలో పిల్లలు చెరువులో పడి మరణించిన ఘటనలో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు దర్యాప్తు చేసి న్యాయం చేయాలని కోరినప్పటికీ, ఆ కేసును సైతం తారుమారు చేసి సీఐ లబ్ధి పొందారని పేర్కొన్నారు. 2024 ఆగస్టు 15న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి సీఐ శివ ప్రసాద్ రూ. 20 కోట్ల రూపాయలు లంచాలు దండుకున్నారని సవాలు చేస్తూ, తన వద్ద ఉన్న ఆధారాలతో సహా నిరూపిస్తానని ఆ కార్యకర్త పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, దళిత వర్గాల ప్రజలు ఏ అవసరం వచ్చి పోలీస్ స్టేషన్‌కు వచ్చినా కేసు పరిష్కారానికి కనీసం 50,000 నుంచి 1 లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సీఐ పాల్పడిన పలు అక్రమాలను ఆ కార్యకర్త ఈ సందర్భంగా బయటపెట్టారు. ముస్తాబాద్ లో మహిళల ఫోర్జరీ సంతకాలు చేసి బెదిరింపులకు పాల్పడి, అక్రమంగా అవతలి వ్యక్తులకు కొమ్ముకాశారని పేర్కొన్నారు. చిక్కవరం గ్రామంలో బాలురు చెరువులో పడి మరణించిన ఘటనలో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆ కేసును పారదర్శకంగా పరిష్కరించమని కోరినప్పటికీ, పట్టించుకోలేదని ఆరోపించారు. ఆతుకూరు గ్రామంలో ఒక వ్యక్తి వద్ద నుండి సొంత భవనాల నిర్మాణం కోసం పెద్ద మొత్తంలో వసూలు చేశారని, కాకినాడ, నున్న ప్రాంతాల్లో భవనాలు నిర్మిస్తూ, ఇళ్లను కబ్జా చేస్తున్నారని మండిపడ్డారుపోలీస్ స్టేషన్‌కు పనిమీద వచ్చే తెలుగుదేశం పార్టీ శ్రేణులను చులకన చేస్తూ "ఏరా పసుపు చొక్కా" అని సంబోధిస్తూ తీవ్రంగా అవమానిస్తున్నారని తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాటను సైతం ఖాతరు చేయకుండా తానో మునసబులా ప్రవర్తిస్తున్నారని ఆ కార్యకర్త మండిపడ్డారు. స్థానిక నేతలు ఇచ్చిన చిన్న పదవులతో తాము ప్రజా సమస్యలపై పోరాడుతుంటే అధికారుల నుంచి ఇలాంటి వైఖరి ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ అక్రమాలు, అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించి గన్నవరం ప్రజలకు న్యాయం చేయాలని ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను ఓ సాధారణ పౌరుడిగా డిమాండ్ చేశారు.

# డీజే నిషేధ నిబంధనల ఉల్లంఘనపై కేసు

## డీజే సామగ్రి సీజ్

### వజ్జేపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా డీజే నిర్వహణ నిర్వాహకులు, డీజే యజమాని, ఆపరేటర్పై కేసు నమోదు

### డీజే వాహనం, ఇతర సామగ్రి సీజ్



కామారెడ్డిసదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వజ్జేపల్లి గ్రామంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజే నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారనే గ్రామస్థుల ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీసులు చర్యలు చేపట్టారు. డీజే నిర్వహణకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, పోలీస్ శాఖ సూచనలు మరియు నిబంధనలను ఇప్పటికే స్పష్టంగా తెలియజేసినప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ ఆష్ట్రజీణజీట యూత్ ఆధ్వర్యంలో డీజే నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సంబంధిత నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా డీజే యజమాని మరియు ఆపరేటర్పై కూడా కేసు నమోదు చేసి, డీజేకు సంబంధించిన వాహనం మరియు సామగ్రిని పోలీసులు సీజ్ చేశారు.

# నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య

హైదరాబా మల్కాజ్ గిరి కమిషనరేట్ పరిధిలోని నాగోల్ లో దారుణ హత్య జరిగింది. ఒక వ్యర్తిని దుండగులు వేట కొడవళ్లు, కత్తులతో వెంటాడి దారుణంగా హతమార్చారు. మృతుడు భయంతో బండ్లగూడలోని సుప్రీం వైన్స్ షాపులో తలదాచుకున్నాడు. అయినా వెంటాడి ఆ వ్యక్తిని దారుణంగా హతమార్చి, దుండగులు కారులో పారిపోయారు. మృతుడు ఇల్లెందుకు చెందిన రౌడీ షీటర్ నయీమ్గా గుర్తించారు. పాత కక్షల నేపథ్యంలో హత్య జరిగినట్టు పోలీసులు అనుమానిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పులివెందులలో కాల్పులు కలకలం

## టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ

కడప జిల్లా పులివెందులలో కాల్పులు కలకలం రేపాయి. వినాయక మండపం వద్ద టీడీపీ నేతలు పుష్పనాథ్రెడ్డి, విజయ్కుమార్ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం దాడి చేసుకుని, రాళ్లు రువ్వుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ గొడవలో విజయ్ ఇంటి వద్ద ఉన్న రెండు వాహనాలు ధ్వంసమయ్యాయి. పరిస్థితిని అదుపు చేసేందుకు వచ్చిన హజ్ కమిటీ ఛైర్మన్ భాషా గన్మెన్ గాలిలోకి ఒక రౌండ్ కాల్పులు జరిపారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# లండన్ కు సురేఖ



వరంగల్ సెప్టెంబర్ 15,మంత్రిగా చక్రం తిప్పాల్సిన కొండా సురేఖ సారీ చెప్పలేదని మంత్రి పదవి తీసేశారని తన ఇమేజ్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ అసలు సారీ చెప్పాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో మాత్రం చెప్పుకోవడం లేదు. రాజకీయ ఆశయాల కోసం కుమార్తె అతిగా ఆవేశపడటంతోనే సమస్యలు వచ్చాయి. కుమార్తెకు రాజకీయం నేర్పే ప్రయత్నం చేయకపోగా తాము కూడా ఆమె బాటలోనే వెళ్లారు. ఇప్పుడు అన్నీ కోల్పోయాక.. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉండాలనుకుంటున్నారు.సుస్మిత ప్రస్తుతం లండన్ వెళ్లిపోయారని తెలుస్తోంది. కొన్నాళ్ల పాటు అక్కడే ఉండాలనుకుంటున్నారు. తన వల్ల తల్లి మంత్రి పదవి పోయిందని ఆమె బాధపడుతున్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో కన్నీరు పెట్టుకున్నారు కూడా. ఈ అంశం వల్ల ఇంకా ఎక్కువ సమస్యలు రాకూడదని కొన్నాళ్లు ఆమె లండన్ వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.కార్యకర్తల్లో తమకు ఉన్న పట్టు నిరూపించుకోవడమే కొండా దంపతులకు ప్రస్తుతం పెద్ద టాస్క్. రాబోయే వరంగల్ మహానగర పాలక సంస్థ కార్పొరేషన్ ఎన్నికలను వీరు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దశాబ్దాలుగా తమ వెంట నడిచిన పాత కార్యకర్తలకు, నమ్మకస్తులైన అనుచరులకు కార్పొరేటర్ టికెట్లు ఇప్పించుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఒకవేళ పార్టీ పరంగా కొన్ని స్థానాల్లో సమన్వయ లోపం వచ్చినా లేదా కాంగ్రెస్ టికెట్ దక్కకపోయినా, తమ మద్దతుదారులను స్వతంత్ర అభ్యర్థులుగానైనా బరిలోకి దించి గెలిపించుకోవాలని, తద్వారా వరంగల్ నగరంలో కొండా మార్క్ ఆధిపత్యాన్ని చాటాలని భావిస్తున్నారు.మంత్రి పదవి కోల్పోవడం కొండా సురేఖను మానసికంగా కుంగదీసినప్పటికీ, రాజకీయంగా వెనక్కి తగ్గే ఆలోచనలో కొండా దంపతులు లేరు. కాంగ్రెస్ పార్టీ కన్నా.. తన. బలమే ఎక్కువ అని నిరూపించేలా వరంగల్ కార్పొరేషన్ , పరకాల స్థానాల్లో సొంత వర్గాన్ని బలోపేతం చేసుకోవడం ద్వారా హైకమాండ్‌కు తమ అవసరమైన శక్తినంతా నిరూపించుకోవాలని చూస్తున్నారు. రాజకీయంలో తాత్కాలిక వెనుకంజలు సహజమే అయినప్పటికీ, కార్యకర్తల బలంతో మళ్లీ పుంజుకుని కుమార్తెకు తిరుగులేని రాజకీయ భరోసా ఇవ్వడమే కొండా కుటుంబం ముందున్న ఏకైక లక్ష్యంగా కనిపిస్తోంది.

# గులాబీ వైపు..దానం చూపు

హైదరాబాద్, సెప్టెంబర్ 15, హైదరాబాద్ రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహార శైలి ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న దానం, గడిచిన కొన్ని రోజులుగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపైనే బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక డ్రా కార్యక్రమంలో తనకు కనీసం సమాచారం ఇవ్వలేదని ప్రోటోకాల్ రచ్చ చేయడం, అసెంబ్లీ సాక్షిగా తన స్నేహితుడు పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడటం రాజకీయ వర్గాలను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది. దీనికి తోడు మాజీ సీఎం కేసీఆర్ పాలనను, ఆయన విజన్‌ను పొగుడుతూ కామెంట్లు చేయడం చూస్తుంటే.. దానం నాగేందర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారనే ప్రచారం జోరందుకుంది.కాంగ్రెస్‌లో చేరి తనకు దక్కిందేమీ లేదనే తీవ్ర తీవ్ర నైరాశ్యంలో దానం ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత, ఆయనకు మంత్రివర్గంలో చోటు దక్కుతుందనే ప్రచారం జరిగింది. అయితే డిగ్రేడ్ ఇమేజ్, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ముప్పు కత్తిలా వేలాడుతుండటం, హైదరాబాద్ కాంగ్రెస్ రాజకీయాల్లో సొంత పార్టీ నేతల నుంచే వస్తున్న ఆధిపత్య పోరుతో దానం తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. కాంగ్రెస్‌లో ఉండి సాధించేది ఏమీ లేకపోగా, నియోజకవర్గంలోనూ పట్టు కోల్పోయే ప్రమాదం ఉందనే భావనతోనే ఆయన తిరిగి పాత గూటికి వెళ్లేందుకు సంకేతాలు ఇస్తున్నారనే విశ్లేషణలు ఉన్నాయి.

అయితే, ఇక్కడ అసలైన ట్విస్ట్ ఏంటంటే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దానం నాగేందర్‌ను మళ్లీ పార్టీలోకి ఆహ్వానిస్తారా లేదా అనేది? 2023 ఎన్నికల తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ మొదటి వరుసలో ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలోకి వెళ్లగానే మరోలా మారిన నేతలను తిరిగి చేర్చుకుంటే పార్టీ క్యాడర్‌కు ఎలాంటి సంకేతాలు వెళ్తాయనే ఆలోచన బీఆర్ఎస్ అధిష్ఠానంలో ఉంది. దానం లాయలిటీ పై కేసీఆర్‌కు ఏమాత్రం గురి లేకపోతే, ఆయనను కనీసం ఫార్మ్‌హౌస్‌లోకి కూడా రానివ్వరనే అభిప్రాయం ఉంది.మరో కోణంలో చూస్తే బీఆర్ఎస్‌కు హైదరాబాద్‌లో బలమైన మాస్ లీడర్ల అవసరం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దానం నాగేందర్‌కు దశాబ్దాలుగా సొంత క్యాడర్ ఉంది. నగరంలో బీఆర్ఎస్ బలాన్ని నిలబెట్టుకోవడానికి, బిసి సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతగా దానం సేవలు ఉపయోగపడతాయని గులాబీ దళం భావిస్తే ఆయనకు తలుపులు తెరిచే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేయడానికి దానం లాంటి నేత తిరుగుబాట పట్టడం బీఆర్ఎస్‌కు రాజకీయంగా పెద్ద విజయం అవుతుంది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. ఒకవేళ దానం మళ్లీ పార్టీలోకి వస్తే, ఇన్నాళ్లూ ఆయనను విమర్శించిన స్థానిక బీఆర్ఎస్ నేతలు ఆయనతో కలసి పనిచేస్తారా అనేది మరో సవాలు. కాంగ్రెస్‌లో ఇమడలేక, ప్రభుత్వ తీరుపై అసహనంతో ఉన్న దానం నాగేందర్ బీఆర్ఎస్ వైపు వంగి చూడటం హైదరాబాద్ రాజకీయాల్లో పెద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. కేసీఆర్ మనసు కరిగి దానంకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేక నమ్మకం లేని నేత అని పక్కన పెడతారా అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

# నామినేటెడ్ పోస్టులలో సోషల్ ఇంజనీరింగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 15, తెలంగాణలో ఏడాదిపాటు కేబినెట్ విస్తరణ అంశం హాట్ టాపిక్‌గా ఉండేది. ఈ క్రమంలో మహమ్మద్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలను కొన్ని నెలల కిందట మంత్రి పదవులు వరించాయి. అయినా మరో ముగ్గురికి కేబినెట్ బెర్త్ ఇవ్వడానికి అవకాశం ఉండటంతో తెలంగాణలో కాంగ్రెస్ నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. తాజాగా మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేశారు. ఈ క్రమంలో నామినేటెడ్ పదవుల భర్తీ అంశం తెరపైకి వచ్చింది.తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి సుమారు 50 కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల పదవులను భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఈ మేరకు సిద్ధం చేసిన అభ్యర్థుల జాబితాను సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌కు పంపనున్నారు. వారి నుంచి ఆమోదం లభిస్తే అధికారిక ప్రకటన వెలువడనుందని తెలిసిందే. 2024 జులైలో రెండేళ్ల పదవీకాలంతో నియమితులైన పలువురు నేతల పదవీకాలం ఈ ఏడాది జులైతో ముగియగా, మరికొందరికి అవకాశాలు కల్పించారు. అయితే పదవులు పొందిన కొందరు నాయకులు పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడం లేదని పీసీసీ అంతర్గత సమీక్షలో అసంతృప్తి వ్యక్తమైనట్లు తెలుస్తోంది. ఇలాంటి వారికి మళ్లీ అవకాశం ఇవ్వకూడదని, పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్న నేతలకు ఛాన్స్ ఇచ్చేందుకు పీసీసీ, ఏఐసీసీ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. మరోసారి తమకే ఛాన్స్ ఇవ్వాలని ఆ నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. కానీ పార్టీ కోసం శ్రమించే వారికే పదవులు ఇవ్వాలని భావిస్తోంది.నామినేటెడ్ పదవుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ మార్గదర్శకాలు జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణ అమలుతో తమ జనాభా నిష్పత్తికి అనుగుణంగా పదవులు కేటాయించాలని మాదిగ సామాజికవర్గ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కులగణన నివేదికల ఆధారంగా గతంలో పెద్దగా ప్రాతినిధ్యం దక్కని కులాలకు ప్రాధాన్యమివ్వనున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించిన నేతల జాబితాలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి తెప్పించుకుని వారికి అవకాశం కల్పిస్తామని పీసీసీ వర్గాలు తెలిపాయి. కాగా, జులైలో పదవీకాలం పూర్తయిన నిర్మలా జగ్గారెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, శివసేనారెడ్డి, మెట్టు సాయికుమార్, ఈరవత్రి అనిల్, బెల్లయ్య నాయక్, ప్రీతం, మల్‌రెడ్డి రాంరెడ్డి, నూతి శ్రీకాంత్ వంటి వారికి మరోసారి అవకాశం ఇవ్వడంపై ప్రతిపాదనలు ఉన్నాయి. శివసేనారెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ రాకపోతే కనుక తిరిగి నామినేటెడ్ పదవి కన్ఫామ్ అని పార్టీలో వినిపిస్తోంది. పలువురు నాయకులు తొలిసారి పదవులు దక్కించుకోనున్నారు.

# 22 భూముల వివాదమా... సంక్షోభమా

హైదరాబాద్, సెప్టెంబర్ 15, తెలంగాణ రాజకీయాల్లో రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 22ం నిషేధిత భూముల జాబితా అంశం తీవ్ర దుమారం రేపుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం 16 లక్షల ఎకరాలు మాత్రమే నిషేధిత జాబితాలో ఉంటే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏకంగా కోటి 16 లక్షల ఎకరాలను 22ం పరిధిలోకి నెట్టేశారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిస్తున్నారు. మరోవైపు, 22ం కింద పొరపాటుగా చేరిన ప్రైవేట్ భూములు కేవలం కొన్ని వేల ఎకరాలు లేదా కొన్ని లక్షల ఎకరాలేనని, గత ప్రభుత్వ హయాంలో ఉన్న రికార్డులను సవరించే క్రమంలో డిజిటల్ డేటా అప్‌డేట్‌లో జరిగిన సాంకేతిక పొరపాట్లను మాత్రమే బీఆర్ఎస్ పెద్దది చేసి చూపిస్తోంది అని ప్రభుత్వ వర్గాలు, చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ ఖండిస్తున్నారు. ఎవరి లెక్కల్లో నిజముంది, అసలు సమస్య తీవ్రత ఎంత అనే అంశంపై రాజకీయ పరిశీలన ఆసక్తికరంగా మారింది.సాంకేతికంగా పరిశీలిస్తే, తెలంగాణ మొత్తం వైశాల్యం దాదాపు 2.75 కోట్ల ఎకరాలు కాగా, అందులో దాదాపు 1.5 కోట్ల ఎకరాలకు మాత్రమే పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఉన్నాయి. మిగిలిన భూమి ప్రభుత్వ, అటవీ, అసైన్డ్, ఇనాం, దేవాదాయ, వక్ఫ్ మరియు వివిధ వివాదాల్లో ఉన్న భూములు. రెవెన్యూ రికార్డులను ధరణి నుంచి కొత్తగా తెచ్చిన భూభారతి సిస్టమ్‌లోకి డిజిటలైజ్ చేసే సమయంలో, చట్టబద్ధమైన క్లారిటీ లేని నిరుపయోగ లేదా అసైన్డ్, ప్రభుత్వ భూముల కేటగిరీలన్నింటినీ సిస్టమ్ ఆటోమేటిక్‌గా 22ం డ్రావర్లోకి నెట్టేసింది. కేటీఆర్ చెబుతున్న కోటి ఎకరాల లెక్కలో అటవీ భూములు, ప్రభుత్వ రిజర్వ్ కేటగిరీలు, చెరువులు, కుంటలు , పాత అసైన్డ్ భూములు ఉన్నాయి. అయితే, సాధారణ ప్రజలకు సంబంధించిన ప్రైవేట్ పట్టా భూములు ఇందులో చిక్కుకోవడం వల్లనే అసలు వివాదం రాజుకుంది.వాస్తవానికి క్షేత్రస్థాయిలో సమస్య తీవ్రత ఉందా అంటే.. ఖచ్చితంగా హైదరాబాద్ చుట్టుపక్కల మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోనూ, ఉమ్మడి జిల్లాల పట్టణ ప్రాంతాల్లోనూ లేఅవుట్లు, ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన సామాన్యులకు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇన్నాళ్లూ క్రయవిక్రయాలు జరిగిన భూములు ఉన్నట్టుండి 22ం లోకి మారడంతో ప్లాట్ల యజమానులు అభద్రతాభావానికి గురయ్యారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా అసెంబ్లీ వేదికగానూ, ప్రెస్ మీట్లలోనూ స్పందిస్తూ సాంకేతిక పొరపాట్ల వల్ల కొన్ని ప్రైవేట్ ఆస్తులు 22ంలోకి వచ్చాయి, బాధితులకు క్షమాపణలు చెబుతున్నాం అని ప్రకటించాల్సి వచ్చింది. ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి విజ్ఞప్తులు స్వీకరిస్తుండటం ప్రభుత్వం సమస్య ఉనికిని అంగీకరించినట్లే స్పష్టం చేస్తోంది.అసెంబ్లీ ఎన్నికల ఓటమి, పార్లమెంట్ ఎన్నికల దెబ్బ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిఫెన్స్ లోకి నెట్టేందుకు బీఆర్ఎస్ కు '22ం' ఒక బలమైన ఆయుధంగా దొరికింది. తెలంగాణలో భూమి అనేది అత్యంత భావోద్వేగపూరితమైన అంశం. గతంలో తాము తెచ్చిన ధరణిని కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించినందున, ఇప్పుడు కాంగ్రెస్ తెచ్చిన రెవెన్యూ మార్పుల లోపాలను ఎండగట్టడానికి కేటీఆర్, హరీశ్‌రావు ఈ అంశాన్ని ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రజా పోరాటాలుగా కంటే, ప్రతిపక్ష పార్టీగా బాధితుల సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం భూములను కాజేయడానికే 22ం ని వాడుతోంది అనే నెరేటివ్‌ను సెట్ చేయడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. బాధితులు ఎందుకు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేయడం లేదనే దానికి కారణం.. ఈ ఇబ్బంది పడుతున్న వారిలో ఎక్కువ మంది పట్టణాల్లోని మధ్యతరగతి చెందిన ప్లాట్ల యజమానులు కావడమే. వీరు ప్రజా ఉద్యమాల కంటే చట్టపరమైన పరిష్కారాలకో లేదా కలెక్టరేట్లలో దరఖాస్తులు చేసుకునే మార్గానికో ప్రాధాన్యత ఇస్తారు. పైగా, ప్రభుత్వం సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, అభ్యంతరాలను స్వీకరిస్తుండటంతో మా భూమి మాకు వస్తుందిలే అనే ఆశతో చాలామంది వేచి చూసే ధోరణిలో ఉన్నారు. 22ం వివాదంలో కోటి ఎకరాలు ఆక్రమణలకు గురవుతున్నాయి అన్నది బీఆర్ఎస్ రాజకీయంగా పెంచి చూపుతున్న అంకె అయితే, ఏమీ లేదంతా సాధారణమే అనడం కాంగ్రెస్ డిఫెన్సివ్ టాక్టిక్. రాత్రికి రాత్రే ప్రైవేట్ ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళ్లడం వల్ల సామాన్య ప్రజల్లో ఆందోళన కలగడం పచ్చని నిజం. ఈ సమస్యను ఎంత త్వరగా క్లియర్ చేసి, నిజమైన హక్కుదారులకు క్లియరెన్స్ ఇస్తే.. అంత త్వరగా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ విసురుతున్న రాజకీయ బాణాల నుంచి బయటపడగలదు.

# ఫ్యూచర్ సిటీ వర్సెస్ ఫార్మా సిటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 15, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్రస్థాయి రాజకీయ సమరానికి వేదికగా మారింది. అంతర్జాతీయ వేదికలపై, అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఫ్యూచర్ సిటీని మణిహారంగా మార్చేందుకు రేవంత్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. ఫ్యూచర్ సిటీకి అసలు భవిష్యత్తే లేదు, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టును రద్దు చేస్తాం, ఎవరూ పెట్టుబడులు పెట్టవద్దు అని ఓపెన్ వార్నింగ్ ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతోంది.కేటీఆర్ విసురుతున్న ప్రధాన అస్త్రం వెనుక చట్టపరమైన సవాలు ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముచ్చర్ల ప్రాంతంలో దాదాపు 14,000 ఎకరాల భూమిని హైదరాబాద్ ఫార్మా సిటీ కోసం రైతులకు పరిహారమిచ్చి సేకరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రభుత్వ లేదా పబ్లిక్ ప్రయోజనం కోసం సేకరించిన భూమిని, ఆ ప్రయోజనానికి వాడకుండా రియల్ ఎస్టేట్ రంగానికి లేదా ఇతర వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా చెల్లదు. ఫార్మా సిటీని రద్దు చేసి, అదే భూమిలో సీఎం తన కుటుంబ సభ్యులు, అస్మదీయుల లబ్ధి కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అనేది కేటీఆర్ చేస్తున్న ప్రధాన ఆరోపణచట్టపరమైన పాయింట్లు పక్కనబెడితే, పారిశ్రామికంగా కేటీఆర్ వ్యాఖ్యల్లో నిపుణులు కూడా కొన్ని హెచ్చరికలను గమనిస్తున్నారు. ఏదేని ఒక ప్రాజెక్టుపై కోర్టుల్లో చిక్కుముళ్ళు పడినా, భూసేకరణ చెల్లదని రైతులు కోర్టును ఆశ్రయించినా ఆ పెట్టుబడుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ఇటీవల కేటీఆర్ తుక్కుగూడ, రావిర్యాల పరిసరాల్లో పర్యటించి, టెస్సెరాక్ట్ అడ్వాన్స్ సిస్టమ్స్ వంటి సంస్థలకు తక్కువ ధరకు భూకేటాయింపులు జరిగాయని ఆరోపిస్తూ నేరుగా భూములను సందర్శించడం ద్వారా ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించే ప్రయత్నం చేశారు. ఏ బహుళజాతి కంపెనీ అయినా స్థిరమైన విధానాలు, న్యాయపరమైన చిక్కులు లేని భూములనే కోరుకుంటుంది తప్ప, రేపు ప్రభుత్వం మారితే రద్దయ్యే ప్రాజెక్టుల్లో రూ. వందల కోట్లు పెట్టడానికి సాహసించవు. రేవంత్ రెడ్డి వైపు నుంచి చూస్తే.. హైదరాబాద్ ప్రతిష్టను ఏఐ , గ్రీన్ ఎనర్జీ, స్కిల్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ వంటి గ్లోబల్ ట్రెండ్స్‌కు అనుగుణంగా రీబ్రాండ్ చేయాలనేది ఆయన వ్యూహం. ప్రదూషక ఫార్మా రంగాన్ని హైదరాబాద్ సమీపంలో కాకుండా ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల క్లస్టర్లుగా విస్తరించి, ఈ విలువైన భూమిలో క్లీన్-టెక్, డిఫెన్స్, ఐటీ ఆధారిత ఫ్యూచర్ సిటీని నిర్మించడం ద్వారా నగర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కేటీఆర్ ప్రతికూల ప్రచారం చేస్తున్నారు అని సీఎం వర్గాలు తిప్పికొడుతున్నాయిఈ పొలిటికల్ వార్‌లో ప్రధాన నష్టం జరిగేది తెలంగాణ పారిశ్రామిక వాతావరణానికే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఏపీలో అమరావతి ప్రాజెక్టు విషయంలోనూ ఇలాగే ప్రభుత్వం మారినప్పుడు విధానాలు మారిపోవడం వల్ల అక్కడి ప్రాజెక్టులు నిలిచిపోయి తీవ్ర ఆర్థిక నష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో కూడా మా ప్రభుత్వం వస్తే ఈ ఒప్పందాలను రద్దు చేస్తాం అని ప్రతిపక్షం బహిరంగంగా ప్రకటిస్తే, అది నూతన పెట్టుబడిదారుల్లో అనిశ్చితిని, అభద్రతాభావాన్ని పెంచుతుంది. రేవంత్ రెడ్డి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ఫార్మా సిటీ భూములను ఫ్యూచర్ సిటీకి మళ్లించడంలో ఉన్న న్యాయపరమైన అడ్డంకులను చట్టబద్ధంగా తొలగించుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు, రాజకీయ విభేదాలు ఏవైనా ఉన్నప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు మరియు యువత ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన 'హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్'ను దెబ్బతీసేలా నేరుగా పెట్టుబడిదారులను బెదిరించే స్థాయి వ్యాఖ్యలు చేయడం కేటీఆర్ చేసిన వ్యూహాత్మక పొరపాటనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధం తెలంగాణ శ్రేయస్సుకు, పెట్టుబడుల ప్రవాహానికి ఆటంకం కాకూడదని సమాజం ఆశిస్తోంది.

# పంచాయితీకి ఫుల్ స్టాప్ ఎప్పుడు

వరంగల్ సెప్టెంబర్ 15, మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత కొండా సురేఖ సైలెంట్ గా ఏం లేదు. తన లాబింగ్ చేస్తూనే ఉంది. అలా చేయకపోతేనే ఆశ్చర్యం. పైగా కాంగ్రెస్ పార్టీ.. అందులో ఒక్కొక్కరు ఒక్కోశక్తి. పార్టీ నాశనమైన పర్వాలేదు.. తమ సేఫ్ గా ఉంటే చాలు అనే క్యారెక్టర్లే ఎక్కువ. అలాంటప్పుడు ఇలా జరగకుంటే.. ఇంకెలా జరుగుతుంది..సురేఖని మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత.. కాంగ్రెస్ పార్టీలో కొద్ది రోజులు మాత్రమే వాతావరణం సానుకూలంగా ఉంది. ఆ తర్వాత మళ్లీ మొదలైంది.. ఈసారి ఏకంగా కొండా సురేఖ భర్త మురళి తెరమీదకి వచ్చాడు. తను ఏదో చెప్పుకుంటూ పోయాడు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తాడట. ఉన్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మళ్లీ గెలువు సారూ.. రాహుల్ గాంధీని తర్వాత ప్రధానమంత్రిని చేద్దువు గాని..కొండ మురళి దగ్గర ముగ్గురు ముస్లిం డ్రైవర్లు పని చేస్తారట. పైగా ఆయన దగ్గర రేర్ మోడల్ కారు ఉందట. కూతురితో వాళ్లకు సంబంధం లేదట.. సంబంధం లేదనుకున్నప్పుడు అప్పట్లో సుమంత్ వ్యవహారం లో సుస్మిత మాట్లాడినప్పుడు సురేఖ ఎందుకు సారీ చెప్పినట్టు.. కాంగ్రెస్ పార్టీలో కనీసం ప్రాథమిక సభ్యత్వం కూడా లేని సుస్మిత మంత్రి కుమార్తె హోదాలోనే కదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద విమర్శలు చేసింది.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ఇంకా మిగతా మంత్రుల మీద అడ్డగోలుగా మాట్లాడింది.. ఇవే మాటలు బయటి వాళ్లు మాట్లాడితే పెద్దగా పట్టించుకునే వాళ్ళు కాదు. కానీ.. సురేఖ కుమార్తె హోదాలోనే ఆమె మాట్లాడింది. కొండ మురళి ఈ విషయాన్ని డైవర్ట్ చేయవచ్చు గాని.. అసలు టార్గెట్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డినే.ఆర్లెడీ సుమంత్ ఓఎస్డిగా ఉన్నప్పుడు చేసిన యవ్వారాలను తవ్వుతోంది ప్రభుత్వం.. మరి కొద్ది రోజుల్లో అసలు నిజాలు బయటపడడం ఖాయం. పైగా మంత్రిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పై ప్రశంసలు కురిపించి.. ఇప్పుడేమో ప్రభుత్వంలో ఎవరూ బాగోలేరు.. కెసిఆర్ మంచోడు.. ఇలాంటి మాటలు మాట్లాడిన తర్వాత అసలు కాంగ్రెస్ పార్టీలో ఎలా ఉంటారు.. ఎందుకు ఉంటారు.. ఈ విషయం గురించి కొండ మురళి ఆలోచించాడా.. లేదా తన భార్య మాటలతో తన సంబంధం లేదని మళ్ళీ చెప్తాడా.. ఒకసారి కాంగ్రెస్.. మరోసారి వైసిపి.. ఆ తర్వాత గులాబీ పార్టీ.. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్.. తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్నప్పుడే.. కేవలం పదవుల కోసం.. ఇతర వ్యవహారాల కోసం వీర విధేయ తెలంగాణ వ్యతిరేకి జగన్ కు జై కొట్టిన చరిత్ర కొండ మురళి దంపతులది.. జగన్ తో చెడిపోయిన తర్వాత మళ్లీ గులాబీ పార్టీ కండువ కప్పుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాయకులు లేనట్టు.. తెలంగాణ వాదులు లేనట్టు కేసీఆర్ వీళ్లకు కండువా కాపాడు. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాడు.. సురేఖ ఎమ్మెల్యేని చేశాడు. అక్కడ ఏమైనా కుదురుగా ఉన్నారా అంటే.. అక్కడ కూడా ఇదే పంచాయతీలు.. ఎర్రబెల్లి దయాకర్ రావు.. కడియం శ్రీహరి.. ఉన్నన్ని రోజులు గెట్టు పంచాయతీలు..ఇంత జరిగిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొండా సురేఖను బుజ్జగించడం ఏంటి.. క్యాబినెట్ హోదా ర్యాంకు పోస్ట్ ఇస్తామని చెప్పడమేంటి.. అంటే రేవంత్ రెడ్డి పంతం కేవలం అధిష్టానం ముందు వారం రోజులేనా.. రేపట్నాడు ఇలాంటి సంఘటనలు జరిగితే.. అధిష్టానం ముందు పలుకుబడి ఉన్న నాయకులు మళ్లీ పదవులు తెచ్చుకుంటే.. రేవంత్ రెడ్డి పరపతి ఏమవుతుంది.. సీఎం కు ఉన్న స్థాయి ఏమవుతుంది.. అసలే అంతంతమాత్రంగానే దేశంలో ఉంది కాంగ్రెస్ పార్టీ. పైగా తెలంగాణ మాత్రమే ఇప్పుడు ఆ పార్టీకి ఒకరకంగా ఆర్థికంగా సపోర్ట్ ఇస్తోంది. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రిని బలహీనపరిచే కుట్ర చేస్తే అది రాహుల్ గాంధీకి అంతిమంగా నష్టం. ఇలాంటి రాజకీయాలు చేసి ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ఎలా అవుతారు.. చివరికి కెసిఆర్ కోరుకున్నట్టుగానే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాజకీయాలు చూస్తే.. నవ్వు రావడం కాదు.. ఇంకా చాలా వస్తుంది.. 2014 .. 2018 ఎన్నికల్లో చావు దెబ్బ తిన్న తర్వాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా లేపాడు.. ఎలా భుజాలకు ఎత్తుకున్నాడు అందరికీ తెలుసు.

రేవంత్ రెడ్డి ని డౌన్ చేస్తే ఆటోమేటిక్గా బలపడొచ్చు.. కాంగ్రెస్ పార్టీని తొక్కొచ్చు.. ఇదే గులాబీ బాస్ కెసిఆర్ స్ట్రాటజీ.. అచ్చం దాన్ని అమలు చేస్తోంది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం.. బహుశా ప్రపంచంలో ఏ పార్టీ కూడా ఇంత దిక్కుమాలినతనంతో ఆలోచించదు.

పాపం కాంగ్రెస్ పార్టీ.. జాలిపడటం తప్ప చేసేది ఏమీ లేదు.

## మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని మృతి తీవ్రగ్భ్రాంతికరం

## ప్రజా జీవితంలో ఆయన సేవలు చిరస్మరణీయం :

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

నెల్లూరు, సెప్టెంబర్ 15: మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని గారి ఆకస్మిక మరణం తనను తీవ్రగ్భ్రాంతికి గురిచేసిందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ప్రజా జీవితంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన ఆళ్ల నాని గారు.. ఉప ముఖ్యమంత్రిగా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులకు, అభిమానులకు, ప్రజలకు తీరని లోటని అన్నారు.ఆళ్ల నాని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, ఈ తీరని విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆయన కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు.ఆళ్ల నాని కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# ఇక ఏటా 10 శాతం అద్దె..

హైదరాబాద్, సెప్టెంబర్ 15, హైదరాబాద్ మహానగర పాలన, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన కోర్ అర్బన్ రీజియన్ బిల్లు-2026 కు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ద్వారా 1955 నాటి పాత జీహెచ్ఎంసీ చట్టానికి స్వస్తి పలుకుతూ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో అత్యాధునిక, సమన్వయపూర్వక పాలనా వ్యవస్థకు నాంది పలికారు. అయితే, ముసాయిదా బిల్లులో పొందుపరిచిన పన్ను పెంపు నిబంధనలపై అసెంబ్లీలో తీవ్ర చర్చ జరగడంతో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది.బిల్లులో ప్రారంభంలో ప్రతిపాదించిన ఏటా 20 శాతం వరకు ఆస్తిపన్ను పెంపు నిబంధనపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఎంఐఎం, బీజేపీ సభ్యులు దీనిపై ఆందోళన వ్యక్తం చేయడంతో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని పన్ను పెంపు గరిష్ఠ పరిమితిని 10 శాతానికి తగ్గిస్తూ సవరణ చేశారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సభలో ఈ సవరణను ప్రవేశపెట్టి, పన్ను పెంపు భారం సాధారణ పౌరులపై పడకుండా, కేవలం ధనిక వర్గాలు మరియు వర్గీకరించిన ఆస్తులకే ఈ గరిష్ఠ పరిమితి వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఈ కొత్త విధానంలో గతంలో ఉన్న వార్షిక అద్దె విలువ స్థానంలో భూమి, భవనం మూలధన విలువ ఆధారంగా ఆస్తిపన్నును లెక్కించనున్నారు. నివాస గృహాలకు 0.15 శాతం, వాణిజ్య సముదాయాలకు 0.75 శాతం చొప్పున పన్ను రేట్లను నిర్ణయించారు. పేద ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ 375 చదరపు అడుగుల లోపు ఉండే ఇళ్లకు సంవత్సరానికి కేవలం రూ. 101 మాత్రమే పన్ను విధించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ మార్పుల ద్వారా మెట్రోపాలిటన్ పరిధిలోని మూడు ప్రధాన కార్పొరేషన్లలో పన్ను విధానం ఒకే రూపంలో ఉండనుదం?.క్యూఆర్ చట్టం ద్వారా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పడే అపెక్స్ గవర్నింగ్ కౌన్సిల్ కేవలం విధానపరమైన నిర్ణయాలు, నగర సమగ్ర అభివృద్ధి ప్రణాళికలకే పరిమితమవుతుందని, మేయర్లు , కార్పొరేటర్ల స్థానిక అధికారాలకు ఎలాంటి భంగం వాటిల్లదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి పై గచ్చిబౌలి పీఎస్ లో ఫిర్యాదు..

## నానక్ రాంగూడ లో భూ వివాదం..

నానక్‌రామ్‌గూడలోని మంత్రీ కాస్మోస్ భవన ప్రాంగణంలోకి కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి, సెక్యూరిటీ సిబ్బందిని బెదిరించి టిన్‌షీట్లు ఏర్పాటు చేశారంటూ మంత్రీ కాస్మోస్ ఓనర్స్ అసోసియేషన్ తరఫున గచ్చిబౌలి పోలీసులకు పెద్దిరాజు ఫిర్యాదు చేశారు. .కే. చంద్రశేఖర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, గడ్డం రవి తదితరుల పేర్లను పిర్యాదు లో పేర్కొన్నారు. నానక్‌రామ్‌గూడలోని సర్వే నంబర్ 130 లో ఉన్న మంత్రీ కాస్మోస్ భవనం ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)గా గుర్తింపు పొందిందని, ఈ భవనంలో వివిధ బహుళజాతి సాఫ్ట్‌వేర్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఫిర్యాదుదారుడు తెలిపారు.సెక్యూరిటీ సిబ్బందిని బెదిరించారని ఆరోపణ

ఉదయం సుమారు 8.40 గంటల సమయంలో మురళీధర్ రెడ్డి, గడ్డం రవి నేతృత్వంలోని కొందరు వ్యక్తులు సౌత్‌వెస్ట్ కార్నర్ గేట్ నుంచి ప్రాంగణంలోకి ప్రవేశించారని తెలిపారు. గేట్‌కు ఉన్న తాళం పగులగొట్టి, అక్కడి కొన్ని నిర్మాణాలను ధ్వంసం చేసి టిన్‌షీట్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన సెక్యూరిటీ సిబ్బందిని తోసివేసి, తమ కార్యకలాపాలకు అడ్డొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం ఘటన భవనంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయిందని తెలిపారు.ఫైర్ ఎమర్జెన్సీ మార్గానికి ఆటంకం ఏర్పడే ప్రమాదంభవనం దక్షిణ భాగంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, జనరేటర్, వ్యర్థాల నిర్వహణ షెడ్ ఉన్నాయని ఫిర్యాదులో తెలిపారు. సౌత్‌వెస్ట్ కార్నర్ ప్రాంతం నీటి ట్యాంకర్లు, చెత్త సేకరణ వాహనాలతో పాటు అత్యవసర సమయంలో ఫైర్ ఇంజిన్ రాకపోకలకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ మార్గాన్ని ఆక్రమిస్తే భవనంలోని ఐటీ సంస్థల కార్యకలాపాలకు, అత్యవసర సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ వీడియోలు, ఫోటోలను పెన్‌డ్రైవ్‌లో పోలీసులకు అందజేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవనానికి భద్రత కల్పించడంతో పాటు ఐటీ సంస్థల కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రీ కాస్మోస్ ఓనర్స్ అసోసియేషన్ పోలీసులను కోరింది. ఈ మేరకు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు పాటు డీజీపీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, మాదాపూర్ డీసీపీ, గచ్చిబౌలి ఏసీపీకి కూడా ఫిర్యాదు ప్రతులను పంపినట్లు పేర్కొన్నారు.

# బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన బీఆర్ఎస్ గిరిజన నాయకుల సమావేశం

మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకుల సమావేశం మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన మహబూబాబాద్ లో జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి సత్యవతిరాథోడ్ హాజరయ్యారు..తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలను చేయడంతోపాటు, గిరిజనులకు రిజర్వేషన్ లు పెంచిన గిరిజనబందు కేసీఆర్ అని, ఈనెల 17న తండా తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేయాలని తీర్మానించారు..ఈ..సమావేశంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, గిరిజన సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీకౌన్సిలర్లు, మాజీప్రజ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం మంట కలిసి పోతుంది

### మహిళలపై పెరుగుతున్న దారుణాలు
### కఠిన చట్టాలు తెస్తున్న మారని
### కామాంధుల తీరు
### ఫోన్లు, సినిమాలు, మరో కారణమా







**చంద్రుగొండ సెప్టెంబర్ 15 ప్రజాబలం ప్రతినిధి:**–ఒకప్పుడు పనిచేసే ప్రదేశంలో, ప్రయాణించే సమయంలో, అర్ధరాత్రి సమయాలలో, అమానుష ప్రదేశాలలో ఎక్కడో మహిళల మీద లైంగిక వేధింపులు, ఆకతాయిలు అసభ్యరంగా ప్రవర్తించటం విన్నాం, చూశాం కానీ నేడు తల్లి ఒడి లాంటి సరస్వతి నిలయాల్లో ఆడబిడ్డలకు రక్షణ లేదు. ప్రాథమిక పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థినులు అనునిత్యం ఏదో ఒక –విద్యాలయంలో ఆకతాయి వేధింపులకు గురవుతున్నారు. ప్రస్తుతం ఆడపిల్లలు బతుకులు దినదిన గండంగా మారాయి. ముక్కుపచ్చలారని పసి కందు నుండి మూడు కాళ్ల ముసలవ్వ వరకు కామాంధుల కామానికి బలైపోతున్నారు. మహిళలకు “ రక్షణ లేకుండా పోతోంది. ముక్కుపచ్చలారని చిన్నారులకు సైతం భద్రత కరువైంది. మహిళలు చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను చూస్తుంటే ఈ ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. కట్టుదిట్ట మైన చట్టాలు, వాటిని అమలు చేసే పోలీసులు ప్రత్యేకంగా ఉమెన్ ప్రొటెక్షన్వింగ్ ఉన్నా –కామాంధులు రెచ్చిపోతున్నారు. అవకాశం దొరికితేచాలు అభం శుభం తెలియని చిన్నారులు మొదలుకుని అమ్మ వయసులో ఉన్న వారిపైనా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పోలీసు లెక్కల ప్రకారాం నగరంలో రోజుకు సగటున 2, 3 అత్యాచార ఆ కేసులు నమోదవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఆందోళనకరమైన అంశం ఏమిటంటే ఈ దారుణాలకు పాల్పడుతున్న వారిలో అధికశాతం మంది నిందితులు – బాధితులకు బాగా తెలిసినవారు, బంధువులు కావటమే. కొన్ని నేరాల్లో మైనర్ బాలురు కూడా నిందితులుగా ఉండటం. మరికొన్ని ఉదంతాల్లో జన్మనిచ్చిన వారే ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. మొబైల్, సినిమాల ప్రభావంతో ఎక్కువ నేరాలు

ప్రతి యేడాది పెరిగిపోతున్న అఘాయిత్యాలకు ప్రధాన కారణం మొబైల్ ఫోన్లు, సినిమాల్లో పెరిగిపోతున్న విచ్చలవిడి తనమే అని పోలీసు అధికారులు విశ్లేషిస్తున్నారు. దీనికితోడు మద్యం, గంజాయి కూడా ఈ నేరాలు పెరగటానికి కారణమవుతున్నాయన్నారు. ప్రస్తుతం ఐదేళ్ల పిల్లల చేతుల్లో కూడా మొబైల్ కనిపించటం సర్వసాధారణమై పోయింది. పదో తరగతి ఆపై క్లాసుల్లో చదువుకుంటున్న మైనర్లు స్కూళ్లు, కాలేజీలకు సెల్ఫోన్లు తీసుకెళు తున్నారు. లంచ్ టైంలో, స్కూల్ పూర్తయిన తరువాత నలుగురైదుగురు ఒకచోట చేరి మొబైల్ ఫోన్లలో ఇంటర్నెట్లో అశ్లీల వీడియోలు చూస్తున్నారు. ఇళ్లకు చేరుకున్న తరువాత కూడా ఇదే పని చేస్తున్నారు. మంచో,చెడో తెలియని వయసులో ఇలా అశ్లీల వీడియోలు చూడటానికి అలవాటు పడి వికృత పోకడలకు గురవుతున్నారు. ఈ క్రమంలోనే మైనర్లు అత్యాచారాల వంటి నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ పరిస్థితికి తల్లిదండ్రులే ప్రధాన కారణమని చెప్పారు. మారం చేస్తున్నారనో, స్టేటస్ కోసమో పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇప్పిస్తున్న తల్లిదండ్రులు ఆ తరువాత వాటిని ఎలా ఉపయోగిస్తున్నారన్న విషయాన్ని పట్టించుకోవటంలేదన్నారు. స్కూల్లు, కాలేజీల్లో అధ్యాపకులు సైతం పిల్లలు మొబైల్ ఫోన్లు వెంట తెచ్చుకుంటు న్నారా అన్న దాని గురించి పట్టించుకోవటం లేదని చెప్పారు. దాంతో అశ్లీల వీడియోలు చూస్తూ కొందరు నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

తెలిసిన వారి వల్లే ఎక్కువ నేరాలు

అఘాయిత్యాలు పెరిగి పోతుండటానికి ప్రధాన కారణం గంజాయి,మద్యం అని చెబుతున్నారు. దీనికి నిదర్శనంగా ఈ మధ్య కాలంలో నగరంలో జరిగిన ఉదంతాన్ని పేర్కొనవచ్చు. ట్యూషన్ మాస్టర్లు, స్కూల్ టీచర్లు, బంధువులు, ఇరుగుపొరుగువారు, స్నేహితులు, అవకాశం దొరికితే చాలు పశు వుల్లా మారుతున్నారు. మహిళలు, మైనర్ బాలికల జీవితాల్లో విషాదం నింపుతున్నారు. ఇక, పెళ్లి చేసుకుంటామని నమ్మించి లైంగిక దాడులకు పాల్పడు తున్నవారి ఉదంతాలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. అత్యాచార కేసుల్లో 98 శాతం నిందితులు బాధితురాళ్లకు తెలిసిన వారే ఉంటున్నారని పలు నివేదిక లు వెల్లడిస్తున్నాయి. భూమి నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో మహిళల్లో సత్తా చూపుతున్న ఈ తరుణంలో, మాకు రక్షణ కల్పించండి అని ఆడపిల్లలు గోడువెళ్లబోస్తున్నారు. విద్య, వైద్య, న్యాయ, రక్షణ, పరిశ్రమలు అన్ని రంగాల్లో ఉన్న మహిళలకు రక్షణ లేకపోతే ఇక సాధారణ జీవితం గడిపే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని, ఇప్పటికై నా ప్రభుత్వాలు ఆడబిడ్డలపై అఘాయిత్యాలు ఆగేలా కఠిన చర్యలు తెస్తే బాగుంటుందని మహిళలు కోరుతున్నారు.

## హమారా ప్రసాద్ ను అరెస్ట్ చేసి, రాజద్రోహం కేసు నమోదు చేయాలి

**– హమారా ప్రసాద్ ను రాష్ట్ర బహిష్కరణ చేయాలి**
**– జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**
**– కండ్లకు గంతలు కట్టుకొని,ప్లకార్డులతో జేబీపీ నిరసన**



కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 15 భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,అంబేద్కర్ గారి పై ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా కల్పిత నాయకుడు అని పుస్తకం రాస్తున్న హమారా ప్రసాద్ ను తక్షణమే అరెస్ట్ చేసి, రాజద్రోహం కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కండ్లకు గంతలు కట్టుకొని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ గత కొంత కాలంగా అంబేద్కర్ గారి పై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆయనను అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాదులు వెనుక ఉండి హమారా ప్రసాద్ తో అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 18వ తేదీన విడుదల చేస్తాను అని ప్రకటించిన కల్పిత నాయకుడు పుస్తకాన్ని ఆవిష్కరించకుండా చూడాల్సిన భాధ్యత అన్ని పార్టీలపై ఉందన్నారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో, అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం ద్వారా పదవులలో ఉన్న,తెలంగాణ అసెంబ్లీకి సంబంధించిన ఒక్క ఎమ్మెల్యే గానీ, ఎమ్మెల్సీ గానీ ఈ అంశంపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది, కాబట్టే ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారని మీ నాయకుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతుంటే రాష్ట్రంలో మాత్రం హమారా ప్రసాద్ అంబేద్కర్ ను విమర్శిస్తుంటే చర్యలు తీసుకోకపోవడం లోని ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కాబట్టి రాజ్యాంగాన్ని గౌరవించవలసిన పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి గారు ఈనెల 18వ తేదీన పుస్తక ఆవిష్కరణను నిలువరించాలని, లేదంటే తర్వాత జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాద్ ను అరెస్ట్ చేసి, రాజ ద్రోహం కేసు నమోదు చేసి, రాష్ట్ర బహిష్కరణ చేసి రాష్ట్రంలో శాంతి, భద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,మున్నా,కిరణ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర్లపల్లి గ్రామంలో విషాదం

### విద్యుత్ షాక్ తో 18 ఏళ్ల యువకుడు మృతి

.తుగ్గలి: తుగ్గలి మండలం జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో మంగళవారం రోజున ఉదయం 8 గంటల సమయంలో విషాద ఘటన చోటుచేసుకుంది.ఉప్పర్లపల్లె గ్రామానికి చెందిన ఎరుకల విక్రమ్ (18) అనే యువకుడు ట్రాక్టర్ హమాలీ పని నిమిత్తం వెళ్లి,అదే గ్రామానికి చెందిన రాముల రంగన్న ఇంటి వద్ద ట్రాలీలోని రాళ్లను అన్ లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు పైన ఉన్న కరెంటు వైర్ తలకు,చేతికి తగిలి విద్యుత్ షాక్ కు గురై కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.మృతుని తండ్రి ఎరుకల మురార్జీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జొన్నగిరి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.

## పాల్వంచలో హరుడు.. హైదరాబాద్లో భాస్కరుడు!

### కేటీపీఎస్ (ఖుఖూ) అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో పోస్టింగులు
### ?ప్రమోషన్లపై సమగ్ర విచారణ జరపాలి..
### దళిత ఉద్యోగులపై చిన్న చూపు....
### నేషనల్ అంబేద్కర్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా రాజేష్ డిమాండ్

పాల్వంచ, సెప్టెంబర్ 15 కేటీపీఎస్ ఏడవ దశ ( తో పాటు వివిధ పవర్ స్టేషన్లలోని అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో పోస్టింగులు, ప్రమోషన్లు, కీలక బాధ్యతల కేటాయింపుల విషయంలో అర్హులైన ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందనే ఆరోపణలపై ఉన్నతస్థాయి సమగ్ర విచారణ జరపాలని నేషనల్ అంబేద్కర్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా రాజేష్ డిమాండ్ చేశారు. కేటీపీఎస్ అకౌంట్స్ విభాగంలో ాయా–ఎ, ంయా–ం పోస్టులు, సుమారు పదేళ్లుగా ఒకే చోట కొనసాగుతున్న అధికారుల వ్యవహారం, సాంక్షన్ పోస్టుల స్థితి, అర్హత ఉన్న సీనియర్ ఉద్యోగులను పక్కనపెట్టి కొందరికి ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత రికార్డులను పరిశీలించి నిజానిజాలు తేల్చాలని ఆయన కోరారు.“పాల్వంచలో హరుడు.. హైదరాబాద్లో భాస్కరుడు” అనే విధంగా కొందరి ప్రభావం కొనసాగుతోందనే ఆరోపణలు ఉద్యోగుల్లో చర్చకు వస్తున్నాయని, హైదరాబాద్ కేంద్రంగా బినామీ పేర్లతో రియల్ ఎస్టేట్ వ్యవహారాలు నడుస్తున్నాయనే ఆరోపణలు కూడా తమ దృష్టికి వచ్చాయని రాజేష్ పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత ఉందో విజిలెన్స్, సంబంధిత ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి తేల్చాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి పవర్ స్టేషన్లో అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో తమకు అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే పదవులు, కీలక బాధ్యతలు కట్టబెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని, ప్రమోషన్ అర్హత ఉన్నా లేకపోయినా కొందరికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో స్పష్టం చేయాలని అన్నారు.అఇ(ండఆ) పరిధిలో ఉన్న పోస్టును (ఎఎఎ ాబిజీణవ) ఏడవ దశకు తీసుకువచ్చి ఒక వ్యక్తికి కేటాయించడం వెనుక ఉన్న నిబంధనలు, అధికారిక ఉత్తర్వులు, కారణాలను బహిర్గతం చేయాలని రాజేష్ డిమాండ్ చేశారు. ఇలాంటి నిర్ణయాలకు సంబంధించి చైర్మన్, డైరెక్టర్లు ఎందుకు స్పందించడం లేదని, సంస్థలో ఇలాంటి వ్యవహారాలపై ఉన్నత యాజమాన్యం దృష్టి పెట్టకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు.మహిళా ఉద్యోగులను కూడా ఉపయోగించుకుంటూ పరిపాలనా వ్యవహారాలను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, వాటిపై కూడా ఎటువంటి పక్షపాతం లేకుండా విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని ఆయన కోరారు.“అధికారాన్ని అడ్డుపెట్టుకుని అర్హులైన దళిత ఉద్యోగులకు మాత్రమే కాదు, ఇతర కులాలకు చెందిన ఉద్యోగులకు కూడా అన్యాయం జరిగితే నేషనల్ అంబేద్కర్ సేన సహించదు. మా సంఘం కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా పనిచేస్తుంది” అని తాలూకా రాజేష్ స్పష్టం చేశారు.ప్రమోషన్ రికార్డులు, సీనియారిటీ జాబితాలు, రోస్టర్ పాయింట్లు, పోస్టింగ్ ఉత్తర్వులు, బదిలీ పాలసీ అమలు, సాంక్షన్ పోస్టులు, దీర్ఘకాలిక పోస్టింగులు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైతే సంబంధిత దర్యాప్తు సంస్థల ద్వారా కూడా విచారణ జరిపించాలని కోరారు.“రియల్ ఎస్టేట్ వ్యవహారాలు, అధికార దుర్వినియోగం, పోస్టింగులు?ప్రమోషన్లలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నప్పుడు విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారు? అవసరమైతే అఎఆ, అఃఎ వంటి దర్యాప్తు సంస్థలు కూడా వాస్తవాలను పరిశీలించాలి. సంస్థ ఉన్నతాధికారులు, చైర్మన్, డైరెక్టర్లు తక్షణమే స్పందించి ఉద్యోగుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలి” అని రాజేష్ అన్నారు.ాయా 1 సీనియార్టీ లేకుండా కట్టిపెట్టడమేంది ప్రమోషన్ లో వచ్చిన వ్యక్తికి ాయా2 ఇవ్వకుండా రహస్యాలు ఏమిటి తక్షణమే ాయా1 సీనియార్టీ ఉన్న వ్యక్తికి ప్రమోషన్లు వచ్చిన వ్యక్తికి ఇవ్వకుంటే హైదరాబాదులో సంబంధించిన మంత్రివర్యులు పవర్ మినిస్టర్ గారికి ఎనర్జీ సెక్రెటరీ చైర్మన్ డైరెక్టర్ గారు మరియు సంబంధించినటువంటి డైరెక్టర్ ను కూడా కలుస్తాము .ాయా 1అధికారిని పెత్తనమా లేకుంటే డి వై సి సి ఏ ( ఆజఅఅం) పెత్తనం మొత్తం కూడా తనే నడిపిస్తుంది ాయా1 అది ఎవరు చూసుకొని ఆమె ఈ విధంగా చేస్తుంది అంటే వీలున్నరు కాబట్టే ఈ విధంగా భ్రష్టు పట్టిస్తున్నారు కావున తక్షణమే వీరిని ట్రాన్స్ఫర్ చేయవలసిందిగా మా డిమాండ్.ఉద్యోగుల సమస్యలపై అధికారులు స్పందించకపోతే ప్రతి పవర్ స్టేషన్లో మాత్రమే కాకుండా హైదరాబాద్ విద్యుత్ సౌధ గేటు ముందు శాంతియుత ధర్నా, నిరసనలు, అవసరమైతే నిరాహార దీక్ష చేపడతామని ఆయన హెచ్చరించారు.

### ఆళ్ల నాని ఇకలేరు.

విశాఖ కాళీకృష్ణ శ్రీనివాస్ అలియాస్ ఆళ్ల నాని ఇకలేరు. గుండెపోటుతో ఆయన మృతి చెందారు. విశాఖ సీతమ్మధార ప్రాంతంలోని తన ఇంట్లోనే ఆళ్ల నాని గుండెపోటుకు గురై కుప్ప కూలారు. కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి.. ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినా ఆయన అప్పటికే చనిపోయిన ట్లు గుర్తించారు. 57 ఏళ్ల ఆళ్ల నాని.. ఏలూరు నుంచి 3 సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించా రు. 2004, 2009, 2019 ఎన్నికల్లో ఆయన గెలిచారు. 2017లో ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆళ్ల నానికి ఇద్దరు కుమారులు ఉండగా.. ఒకరు యూఎస్, మరొకరు యూకేలో ఉంటున్నారు.

## ఫీజులు పెరుగుతున్నాయి - విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి.

**(హెచ్.ప్రతాప్)**

ఇంజినీరింగ్ విద్యకు దేశంలో ఎప్పటినుంచో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. మధ్యతరగతి, సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇంజినీరింగ్ చదివి మంచి ఉద్యోగం సాధించి జీవితాన్ని మెరుగుపరుచుకోవాలనే ఆశతో కళాశాలల్లో చేరుతున్నారు. అయితే ఒకవైపు ఇంజినీరింగ్ విద్యలో నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతుండగా, మరోవైపు ఫీజుల భారం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజుకు తగిన స్థాయిలో విద్య, శిక్షణ, ప్రయోగాత్మక అనుభవం అందుతున్నాయా? అనే ప్రశ్నకు విద్యా సంస్థలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇంజినీరింగ్ విద్య అంటే కేవలం నాలుగేళ్లు తరగతులకు హాజరై పరీక్షలు రాయడం కాదు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, ప్రయోగాత్మక పరిజ్ఞానం, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సాంకేతికతపై అవగాహన విద్యార్థులకు అందాలి. కానీ కొన్ని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, ప్రయోగశాలలు, పరిశ్రమలతో అనుసంధానం, అనుభవజ్ఞులైన అధ్యాపకుల కొరత వంటి సమస్యలు ఉంటే విద్యార్థులు చెల్లిస్తున్న ఫీజుకు తగిన విద్యను పొందలేరు. కళాశాల భవనం పెద్దదిగా ఉండటం కంటే తరగతి గదిలో బోధన నాణ్యంగా ఉండటం ముఖ్యం.

ఇదే సమయంలో ఇంజినీరింగ్ విద్య ఖర్చు కూడా కుటుంబాలపై భారంగా మారుతోంది. ట్యూషన్ ఫీజుతో పాటు వసతి, రవాణా, పుస్తకాలు, పరికరాలు, ఇతర విద్యా ఖర్చులు కలుస్తున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు పిల్లల ఉన్నత విద్య కోసం తమ ఆదాయంలో గణనీయమైన భాగాన్ని వెచ్చించాల్సి వస్తోంది. ఫీజు పెరుగుతున్న కొద్దీ విద్యా నాణ్యత కూడా అదే స్థాయిలో పెరగాలి. ఇది విద్యార్థుల హక్కుతో పాటు విద్యాసంస్థల బాధ్యత.

ఈ నేపథ్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఆర్థిక పరిస్థితులు ఉన్నత విద్యకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో అమలవుతున్న ఇటువంటి పథకాలు ఎంతోమంది విద్యార్థులకు అవకాశాలను అందిస్తున్నాయి. అయితే పథకం ప్రయోజనం నిజంగా విద్యార్థికి చేరేలా దాని అమలులో పారదర్శకత అవసరం. కళాశాలలు, విద్యార్థులు, ప్రభుత్వం మధ్య సమన్వయం లేకపోతే రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో ఆలస్యం, చెల్లింపులపై అనిశ్చితి వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియలో విద్యార్థులపై అనవసరమైన ఆర్థిక ఒత్తిడి పడకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలి.

ఒకవైపు నాణ్యత తగ్గి, మరోవైపు ఫీజులు పెరిగితే విద్యార్థి భవిష్యత్తే నష్టపోతుంది. అందువల్ల విద్యాసంస్థల నాణ్యతను కేవలం ప్రవేశాల సంఖ్యతో కాకుండా అధ్యాపకుల నాణ్యత, ప్రయోగశాలలు, పరిశ్రమ అనుసంధానం, విద్యార్థుల నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు వంటి ప్రమాణాలతో నిరంతరం అంచనా వేయాలి. ఫీజుల విషయంలోనూ పారదర్శకత తప్పనిసరి.

ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేరేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి. విద్యాసంస్థలు కూడా ఫీజును ఆదాయ మార్గంగా కాకుండా విద్యార్థి భవిష్యత్తులో పెట్టుబడిగా చూడాలి.

చివరికి ఇంజినీరింగ్ విద్య లక్ష్యం కేవలం పట్టాలు ఇవ్వడం కాదు---ఉద్యోగానికి, పరిశ్రమకు, దేశ నిర్మాణానికి అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దడం. ఫీజుల భారం తగ్గుతూ, విద్యా నాణ్యత పెరుగుతూ, రీయింబర్స్‌మెంట్ పథకాలు పారదర్శకంగా అమలైనప్పుడే ఉన్నత విద్య నిజమైన సామాజిక సమానత్వానికి సాధనంగా మారుతుంది.

నాణ్యమైన విద్యకు ఫీజు చెల్లిస్తున్న విద్యార్థికి నాణ్యతే తిరిగి లభించాలి. పట్టా చేతిలో ఉండటం కాదు.. ఆ పట్టాకు విలువ ఉండటమే అసలైన విజయం.

## వారేరీ.....! సాహిత్య వ్యాస సంపుటి ఆవిష్కరణ




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ సెప్టెంబర్ 15 : మన మనసులో ఆలోచనలు రేకెత్తించే తులనాత్మమైన వ్యాసాలను చక్కని శైలిలో అనేక విషయాలు రాసిన మాయకుంట్ల నారాయణ రెడ్డిని అభినందనీయుడని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం పూర్వ ఉప కులపతి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. సుమారు పాతిక మంది ప్రముఖవ్యక్తులు గురించి విశ్లేషాత్మక వ్యాసాలు రచించిన రచయిత మాయకుంట్ల నారాయణ రెడ్డి ప్రతిభకు నిదర్శనమని అన్నారు. శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో గానసభలోని గుండవరపు హనుమంతరావు కళా వేదికలో ప్రముఖ రచయిత మాయకుంట్ల నారాయణ రెడ్డి రచించిన వారేరీ....!? సాహిత్య వ్యాస సంపుటి ఆవిష్కరణ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య కొలకలూరి ఇనాక్ వారేరీ....!? సాహిత్య వ్యాస సంపుటిని ఆవిష్కరించారు. అనంతరం ఇనాక్ మాట్లాడుతూ... నేటి విద్యార్థినీ, విద్యార్థులకు ఈ పుస్తకం కరదీపిక వంటిదని ఆయన అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సాహితీ వేత్త ఆచార్య టీ గౌరీశంకర్ మాట్లాడుతూ... ఈ సంపుటి లో రవీంద్రనాథ్ ఠాగూర్, సర్వేపల్లి రాధాకృష్ణ సీ. నారాయణ రెడ్డి, విద్వాన్ విశ్వం, కాళోజీ, దువ్వూరి రామిరెడ్డి, స్వామి వివేకానంద, వేమన గురించి చాలా వివరంగా రాశారని అన్నారు. అదేవిధంగా నెల్లూరుకు చెందిన బంగోరె గురించి చాలా చక్కటి వ్యాసం రాసిన మాయ కుంట్ల నారాయణ రెడ్డి అభినందించారు. చాలా విలువైన వ్యాసాలు ఈ సంపుటిలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రచయిత మాయకుంట్ల నారాయణరెడ్డి తాను రచించిన వారేరీ...!? సాహిత్య వ్యాస సంపుటిని సాహితీ వేత్తబై" ది దేవదాస్ కు అంకిత మిచ్చారు. రచయిత నారాయణ రెడ్డి దంపతులను సభలో పాల్గొన్న అతిథులు ఘనంగా సత్కరించారు. రచయిత నారాయణ రెడ్డి తాను రాసిన వ్యాస సంపుటిలోని పలు వ్యాసాలు గురించి వివరంగా మాట్లాడారు. ఈ సభలో ం "వులు నోరి రాజేశ్వర రావు, జెల్ది విద్యాధరరావు తదితరులు ఈ వ్యాససంపుటిలో ఉన్న పలు వ్యాసాలు గురించి వివరంగా మాట్లాడారు. మానస సంస్థ కార్యదర్శి, కవి డా. రఘు శ్రీ సభకు స్వాగతం పలికారు. ఈ సభలో సంస్థ అధ్యక్షుడు, రచయిత బందారుపల్లి రామచంద్ర రావు, ఉపాధ్యక్షురాలు డా. లలిత వాణి తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు, కవయిత్రులు స్వయకవితా గానం చేశారు. కవులు పెద్దూరి వెంకటదాసు, మిద్దె సురేష్ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.

## అంత్యక్రియలకు వెస్సో ఆర్థిక సహాయం




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ సెప్టెంబర్ 15:ఆర్థికంగా చిక్కి పోయి కదు బీదస్తితిలో కొట్టు మిట్టాడుతు అంత్య క్రియలు సహితం డబ్బులు లేని కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకుంది వేస్సో సంస్థ.

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు కు చెందిన వెదురుపర్తి ముత్య భాస్కరం భర్త తొమ్మిది సంవత్సరాల క్రితం మరణించారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరు కుమారులు అవివాహితులు.ఇటీవల ముత్య భాస్కరం కుటుంబం పై వరుస విషాదాలు విరుచుకు పడ్డాయి. ఆమె చిన్న కుమారుడు వీరాచార్యులు (44) గుండె సంబంధిత సమస్యతో నాలుగు నెలల క్రితం మరణించారు. ఈ విషాదం నుంచి కోలుకోక ముందే, ఆమె పెద్ద కుమారుడు సురేష్ కుమార్ (45) కూడా కిడ్నీ వైఫల్యంతో ఈ నెల 5వ తేదీన మరణించారు.సురేష్ కుమార్ వైద్య చికిత్స కోసం ఉన్నదంతా ఖర్చు చేయడంతో, కుమారుని అంత్యక్రియలు పూర్తి చేయడానికి కష్టమైన పరిస్థితిలో ముత్య భాస్కరం స్థానిక సంఘ నాయకులు మందరపు నాగ మనోహర్ ద్వారా వెస్సో ట్రస్ట్ ను అభ్యర్థించగా, వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో ముత్య భాస్కరం కు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## బీసీ రక్షణ చట్టం కు ప్రిపేర్ చేయాలని ముఖ్యమంత్రి బి.సి శాఖమంత్రికి ఆదేశాలు

**100 బీసీ కాలేజ్ హాస్టల్ లో మంజూరు చేయడానికి సీఎం అంగీకారం**
**దశలవారిగా వెంటనే ఫీజులు చెల్లిస్తామని హామీ**
**ముఖ్యమంత్రితో ఆర్ కృష్ణయ్య భేటీ.**
**బీసీ రక్షణ చట్టం కు ప్రిపేర్ చేయాలని ముఖ్యమంత్రి బి.సి శాఖమంత్రికి ఆదేశాలు**
**100 బీసీ కాలేజ్ హాస్టల్ లో మంజూరు చేయడానికి అంగీకారం**
**దశలవారిగా వెంటనే ఫీజులు చెల్లిస్తామని హామీ**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ సెప్టెంబర్ 15:ఆర్ కృష్ణయ్య నేతృత్వం లో బీసీల వివిధ సమస్యలపై నేడు బీసీ సంఘాల నాయకులు అసెంబ్లీ చాంబర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం తేవడానికి అసెంబ్లీలో చట్టం చేసింది. అదే తరహాలో మన తెలంగాణలో కూడా బీసీ రక్షణ చట్టం తేవాలని ముఖ్యమంత్రిని కోరారు. బీసీలలో అత్యంత వెనుకబడిన కులాలు సంచార జాతులపై ఇప్పటికీ దౌర్జన్యాలు, అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టి వీరికి రక్షణ కల్పించవలసిన అవకాశం ఉందని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

బీసీ కాలేజీ హాస్టల్ లో సీట్లు లభించక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని 100 బీసీ కాలేజీ హాస్టళ్ళు, 120 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని కోరారు.

బీసీ కాలేజీ హాస్టళ్లకు, బీసీ గురుకులకు స్వంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అందుకు గాను స్వంత భవనాలు నిర్మించాలని కోరారు.

ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువు పూర్తయిన 4 లక్షల మంది విద్యార్థులు సర్టిఫికేట్లు కాలేజీలో ఉన్నామని వెంటనే చెల్లించాలని కోరారు.

ముఖ్యమంత్రి హామీలు అంగీకారం.

బీసీ నాయకులతో చర్చించినా ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఈ క్రింది డిమాండ్లు అంగీకరించారు.

100 బీసీ కాలేజీ హాస్టళ్ళు మంజూరు చేయడానికి అంగీకరించారు. వెంటనే బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిపాదన సిద్ధం చేయాలని కోరారు.

ఇక బి.సి రక్షణ చట్టంకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తయారుచేసిన నమూనాను తెప్పించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆదేశాలు ఇచ్చారు.కాలేజీ హాస్టళ్ళకు సంత భవనాలు నిర్మించడానికి హైడ్రా సేకరించిన ఇతర ఖాళి స్థలాలను గుర్తించి హాస్టల్ భవనాలకు ప్రతిపాదన సిద్ధం చేయాలని కోరారు.

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు సాధ్యమైనంతవరకు తొందరగా దశల వారీగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

## ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ సెప్టెంబర్ 15:కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నెలకు రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని, ఆటో నగరాలు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, మాట్లాడుతూ.. చర్చల పేరుతో ఆటో యూనియన్ నాయకులను మోసం చేయడం మానుకుని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆటో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆటో సంక్షేమ బోర్డు అమలు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మన్నే రవికుమార్, ఉపాధ్యక్షుడు ఎస్.కె. దస్తగిరి(చోటు) హెచ్చరించారు. ప్రభుత్వం దిగివచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో ఆటో జేఏసీ నాయకులు ఐబీ చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె. జబ్బార్, రాష్ట్ర కార్యదర్శి సాయిలు,అక్రమ్, ఫిరోజ్, పోతుల కుమార్ ఉమర్ ఖాన్,బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### సిఐ జయన్నపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు పత్తికొండ జర్నలిస్టు జేఏసీ వినతి

పత్తికొండ: పత్తికొండ అర్బన్ సిఐ జయన్నపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పత్తికొండ జర్నలిస్టుల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో ఓబులేష్‌కు వినతిపత్రం అందజేశారు.గత శుక్రవారం వార్తల సేకరణ కోసం వెళ్లిన 'విశాలాంధ్ర' విలేఖరి పట్ల సిఐ జయన్న దుర్భాషలాడుతూ, మెడ పట్టుకుని బయటకు నెట్టివేస్తూ తీవ్రంగా దుష్ప్రవర్తనకు పాల్పడ్డారు. ఈ ఘటనను నిరసిస్తూ పత్తికొండ జర్నలిస్టు జేఏసీ నాయకులు గత ఐదు రోజులుగా వరుస ఆందోళన కార్యక్రమాలు, నిరసనలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... పత్రికా స్వేచ్ఛను హరించేలా, విధి నిర్వహణలో ఉన్న విలేకరిపై దాడికి దిగిన సిఐపై వెంటనే ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పోలీసు అధికారిగా ఉంటూ జర్నలిస్టు పట్ల ప్రవర్తించిన తీరు దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు తగిన న్యాయం జరిగే వరకు తమ నిరసన పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు జేఏసీ ప్రతినిధులు, వివిధ విలేకరుల సంఘాల నాయకులు, స్థానిక రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యతలు చేపట్టిన సముద్రాల క్రాంతి కుమార్



కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 15 తెలంగాణ రక్షణ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యతలను సముద్రాల క్రాంతి కుమార్ చేపట్టారు. పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలను అప్పగించిన నేపథ్యంలో ఆయన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు కల్వకుంట్ల కవితకు సముద్రాల క్రాంతి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాటాలు నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. యువత, మహిళలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు తదితర వర్గాలను పార్టీతో అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ రక్షణ సేనకు బలమైన కేడర్‌ను నిర్మించేందుకు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతానని సముద్రాల క్రాంతి కుమార్ స్పష్టం చేశారు. పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత సూచనలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలో పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

# తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్.. 22ఏ నిషేధిత జాబితా నుంచి భూములు తొలగింపు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :భూభారతి, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుల సమస్యలు, నిరుద్యోగం, కాళేశ్వరం అవినీతి అంశాలను కాంగ్రెస్ ప్రధానంగా ప్రస్తావించింది. ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వడంతో,అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో అంశంపై చర్యలు తీసుకుంటూ వచ్చారు, ప్రస్తుతం రైతుల భూసమస్యల పరిష్కారంపై ప్రధానంగా దృష్టి పెట్టింది ప్రభుత్వం. ధరణి పోర్టల్ స్థానంలో భూభారతిని తీసుకొచ్చిన ప్రభుత్వం, రికార్డుల్లో ఉన్న లోపాలను సరిచేసే పనిలో పడింది. ధరణి సమయంలో లక్షలాది ఎకరాలు 22,ఏ లో చేరాయని రైతులు ఆరోపించారు. ఒక సర్వే నంబర్‌లో కొంత భూమి ప్రభుత్వ భూమిగా ఉంటే ఆసర్వే నెంబర్ మొత్తాన్ని నిషేధిత జాబితాలో చేర్చారని ప్రభుత్వం చెబుతోంది,2023 నుంచి 2024మధ్యతెలంగాణలో 2,కోట్ల 49,లక్షల 97, వేల 312,ఎకరాల భూములు ఉన్నాయి. 3,లక్షల 73,వేల 524,ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. 2023 నుంచి 2024 మధ్య 23, వేల 136,ఎకరాలను ఈ జాబితా నుంచి తొలగించారు,కోర్టు వివాదాల్లో ఉన్న భూములు మినహా మిగిలిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది, నిబంధనలకు విరుద్ధంగా బదిలీ అయిన భూములను తిరిగి అసలైన హక్కుదారులకు అప్పగించే అంశంపైనా ప్రభుత్వం ఫోకస్ పెట్టింది, అక్రమ భూబదలాయింపులకి కారణం అయిన వారిని వదిలిపెట్టేది లేదని సీఎం రేవంత్ ప్రకటించారు,

ధరణి అమలు.తెలంగాణ ఏర్పాటుకు ముందు నుంచి, ధరణి అమలు వరకు ఉన్న భూరికార్డులను పరిశీలించి, లోపాలను సరిచేసే ప్రక్రియ కొనసాగుతోందిభూభారతి, ద్వారా రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది..

# నవంబర్ నెలాఖరులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## పంచాయతీరాజ్ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాబలం ప్రతినిధి:**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన పనుల పురోగతి, పూర్తికావాల్సిన పనులు, ప్రతిపాదిత అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల మరమ్మతులు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల పునరుద్ధరణతో పాటు ప్రతిపాదించిన ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లాలో చేపట్టిన పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాల్సిన పనులను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డి ఈ.లు,ఏఈ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి.

## ఖని లో జరిగిన స్ఫూర్తి సభలో సిపిఐ నేతలు కామ్రేడ్ కలవేని శంకర్, తాండ్ర సదానందం




**పెద్దపల్లి/గోదావరిఖని, సెప్టెంబర్ -15, ప్రజాబలం ప్రతినిధి :** తెలంగాణ సాయధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని,ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం లు డిమాండ్ చేశారు.

మంగళ వారం స్థానిక మెయిన్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సభ సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు సిపిఐ రాష్ట్ర సమితి




సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటానికి సీపీఐ కామ్రేడ్ కలవేన శంకర్, తాండ్ర సదానందం లు పూల మాలలు వేశారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నీ తెలంగాణలో మాత్రం ప్రజలు నిజాం నిరంకుశ పాలన లో మగ్గుతూ అనేక అవస్థలు పడుతున్నారని నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి మఖ్దూం మోహియొద్దీన్ లు ఇచ్చిన సాయుధ పోరాట పిలుపునందుకొని నిజాం సేనలతో దొరలు భూస్వాములతో వీరోచితంగా పోరాడి 4500 మంది కమ్యూనిస్టులు అమరులైనారని అన్నారు. తొలి అమరుడు దొడ్డి కొమురయ్య,షేక్ బందగి లాంటి ఎందరో వీరుల రక్తంతో తెలంగాణ గడ్డ ఎరుపెక్కిందని అన్నారు.మూడు వేల గ్రామాలు విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచారని తెలిపారు. ఇంతటి చారిత్రక పోరాటాన్ని బిజెపి హైజాక్ చేయాలని చూస్తున్నదని, హిందూ ముస్లిం అంటూ మతోన్మాదాన్ని పెంచి పోసిస్తున్నదని విమర్శించారు. కమ్యూనిస్టులు రజాకా ర్లతో చెలిమి చేశారని అబద్ధపు ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నదని ఆరోపించారు. చరిత్ర తెలియని బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తే చరిత్రహీనులుగా మిగులుతారని వారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ తాళ్లపల్లి మల్లయ్య , కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ మాటేటి శంకర్, శనిగరపు చంద్రశేఖర్, ఆసాల రమ , రేణుకుంట్ల ప్రీతం,ఆసాల నవీన్, పడాల కనకరాజు, బూడిద మల్లేష్, అబ్దుల్ కరీం, శనిగరపు తిరుమల,దుబాసి రేణుక , సుధీర్, గుంపుల కుమారస్వామి, కె.జగన్, జైపాల్ రెడ్డి, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిపై విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు

**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 15** జమ్మికుంట జడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేసినట్లు సమాచారం. విద్యార్థులతో అనుచితంగా ప్రవర్తించడం, గిల్లడం, ఇబ్బందులకు గురిచేయడం, అభ్యంతరకర వీడియోలు చూపించడం వంటి ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే విద్యార్థుల తల్లులకు అనుచిత సందేశాలు పంపుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కొందరు తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఇ జె ఎచ్ ఎస్ సేవలపై ప్రత్యేక దృష్టి

## కూకట్‌పల్లి ఇ జె ఎచ్ స్ వెల్‌నెస్ సెంటర్‌లో డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె. ఆనంద్ తనిఖీ



**మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం సెప్టెంబర్ 15:**కూకట్‌పల్లిలోని ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య పథకం (ఇుజీఇూ) వెల్‌నెస్ సెంటర్‌ను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా వెల్‌నెస్ సెంటర్‌లో సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదవుతున్న రోగుల హాజరు వివరాలు, అందిస్తున్న వైద్య సేవలు, రిఫరల్ కేసుల వివరాలను డాక్టర్ ఆనంద్ పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వాటికి సంబంధించిన నమోదు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదీ, లేనిదీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

వెల్‌నెస్ సెంటర్‌లో ప్రయోగశాల సేవలపై కూడా ఆయన ఆరా తీశారు. రక్త నమూనాల సేకరణకు అవసరమైన వాక్యూటైనర్లు అందుబాటులో ఉన్నాయా, వాటి వినియోగం, నమూనాల సేకరణ ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాలను పరిశీలించారు. అదేవిధంగా దంత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని కూడా తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ఉద్యోగులు, జర్నలిస్టులకు ఇ జె ఎచ్ స్ లబ్ధిదారులకు వేగవంతమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టుల ఆరోగ్య ద్వారా అందించే సేవల్లో ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేందుకు ఓ పి, ఐ పి అత్యవసర వైద్య సేవలకు సంబంధించిన పూర్తి ప్రక్రియను డాక్టర్ ఆనంద్ సమీక్షించారు. ఓ పి క్యాప్చర్ విధానం, ఓ పి ప్రాసెస్ ఫ్లో, రిజిస్ట్రేషన్, వైద్యుల సంప్రదింపులు, వైద్య పరీక్షలు, పథకం పరిధిలో లేని ఓ పి విధానాలు, ఐ పి రిజిస్ట్రేషన్, రోగి మూల్యాంకనం, ఆసుపత్రిలో చేర్పు, తుది నిర్ధారణ, వ్యాధి వర్గీకరణ, ప్రీ-ఆథరైజేషన్, చికిత్స, డిశ్చార్జ్ ప్రక్రియలను పరిశీలించారు.

అత్యవసర విభాగంలో రిజిస్ట్రేషన్, అడ్మిషన్ ప్రక్రియలను కూడా తనిఖీ చేసిన డాక్టర్ ఆనంద్.. అత్యవసర పరిస్థితుల్లో పరిరక్షణలో వెల్‌నెస్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని డాక్టర్ కె. ఆనంద్ పేర్కొన్నారు. వైద్య సేవల నాణ్యత, రికార్డుల నిర్వహణ, మందుల లభ్యత, ఆన్‌లైన్ నమోదు, రిఫరల్ వ్యవస్థ, అత్యవసర వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టు లబ్ధిదారులకు వైద్య సేవలు అందించడంలో ఎటువంటి జాప్యం, అంతరాయం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ లబ్ధిదారులకు సమర్థవంతమైన, నాణ్యమైన, నిరంతర ఆరోగ్య సేవలు అందేలా చూడాలని డాక్టర్ కె. ఆనంద్ ఆదేశించారు.

# ఎంపీటీసీ,జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు స్వీకరణ

### నేడు ఎంపీడీవో కార్యాలయం నందు అఖిలపక్ష సమావేశం.

### ఎంపీడీవో విశ్వమోహన్.

తుగ్గలి: మండల వ్యాప్తంగా ఎంపీటీసీ జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాల కొరకు మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో బుధవారం రోజున సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో తుగ్గలి మండలంలో 56 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.ఈ మేరకు సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రదర్శించినట్లు ఆయన తెలియజేశారు.పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తేదీ 15, 16 తేదీలలో తెలియజేయాలని సూచించారు.అదేవిధంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,నిర్వహణపై తేదీ 16వ,బుధవారం మధ్యాహ్నం 11 గంటలకు తుగ్గలి మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ఆయా పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో విలేకరుల సమావేశం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మారుతి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ హరి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్,సి.ఓ లు చెన్నయ్య,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పుప్పాలగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు టెలివిజన్ల బహూకరణ




**గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 15 సెప్టెంబర్ 2026**ది సిటీజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక చైర్మన్ సీతారాం ధూళిపాల దంపతుల ఆర్థిక సహకారంతో పుప్పాలగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రెండు దూరదర్శన్ టి వి (టెలివిజన్) లు అందజేయడశీ జరిగినది. ఇట్టి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నివాస సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షులుగా నూతనముగా బాధ్యతలు స్వీకరించిన ధూళిపాల సీతారాంను స్థానికులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ చేసినారు. కార్యక్రమంలో ఉపేంద్రనాథ్ రెడ్డి, రాజ్ కుమార్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్, సుమనళిని, సంగం శ్రీకాంత్, జైరామ్, సుమన్, బాబురావు, శ్రీబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మర్పల్లి నీలి ఆదిత్య స్నేహితులుటీంతో బుజ్జాగణపయ్య పండగ




**వికారి బంద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి 3 వార్డు గ్రామపంచాయతీ వీధికాలనీలో ఆదిత్య టీం తో బుజ్జి గణపయ్య పండుగ స్నేహితులంతా కలిసి చాలా సంతోషంగా ఆర్భాటంగా భక్తిశ్రద్ధలతో బుజ్జి గణపయ్య పండుగ జరుపుకున్నట్టు తెలిపారు నీలి ఆదిత్య స్నేహితుల పై బుజ్జి గణపయ్య ఆశీస్సులు వారిపై సమృద్ధిగా దయచేయాలని చిన్నారి బాలమిత్రులు సంతోషం వ్యక్తపరిచారు

# మదినగూడ రక్షణ సేన (టిఆర్ఎస్ ) పార్టీ ఎస్ ఎల్ పిఇన్చార్జి వాసలిచంద్రశేఖర్ ప్రసాద్ ఘనంగా ముగిసిన జన్మదిన వేడుకలు




**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 15** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదినగూడ తెలంగాణ రక్షణ సేనపార్టీ కార్యాలయం లో మంగళవారం రోజు ఆ పార్టీ ఇన్చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ జన్మదిన వేడుకలను పార్టీ అభిమానులు, ఆయా ప్రాంతాల నుండి యువకులు మ
హిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్నకు జన్మదిన వేడుకలను తెలియజేస్తూ పాల్గొని ఐదు రకాల పూలబోకెలను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు నుండి మత్క డివిజన్ కు చెందిన కాబోయే కార్పొరేటర్ అభ్యర్థి గుండె దయానంద ముదిరాజ్ ఆధ్వర్యంలో మదినగూడ లోని అర్చన హాస్పిటల్ కి ఎదురుగా ఉన్న ఓ అపార్ట్మెంట్ ప్రాంగ
ణంలో ఏర్పాటుచేసిన చంద్రశేఖర్ ప్రసాద్ జన్మదిన వేడుకలకు ఆయన కుటుంబ




సభ్యులతో పాటు
పార్టీ అభ్యర్థి అభ్యర్థులు,యువకులు కలిసి పుదీనతో తయారుచేసిన గజమాలను వాసిలి చంద్ర
శేఖర్ ప్రసాద్ మెడలో వేసి ఘనంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ ఇన్చార్జివాసవి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ.... శేర్లిం గంపల్లి నియోజకవర్గం పరిధిలో తనతో ప్రయాణి
స్తున్న పార్టీ కార్యకర్తల నుండి నాయకుల వరకు అభిమానులు ప్రతి ఒక్కరు తనపై చూపిస్తున్న ప్రేమ ఆప్యాయలు నిరంతరం నాపై ఇలాగే కొనసాగించా
లని తాను భగవంతునికి కోరుకుంటున్నట్లు మీడి
యాతో ఆయనమనసులోని భావాన్ని వ్యక్త పరిచారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండె దయానంద్ ముదిరాజ్ సతీమణి గుండె లక్ష్మీ ముదిరాజ్, పుష్పలత, స్వప్న గౌడ్, స్వామి గౌడ్, సుజాత, నరేష్,తారా చందు, శంకర్ రోళ్ళ సురేష్ ముదిరా జ్,హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీ సందీప్.. తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లనాని మృతి పట్ల పలువురి సంతాపం

అమరావతి ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని గుండెపోటుతో మంగళవారం కన్నుమూశారు. ఏలూరు నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా పని చేసిన ఆయన.. వైఎస్సార్‌సీపీ హయాంలో వైద్యారోగ్య శాఖ ఆయన పని చేసిన సంగతి తెలిసిందే. ఆళ్ల నాని 2004లో తొలిసారి ఎమ్మెల్యేగా నెగ్గారు. ఆ తర్వాత మరో రెండు పర్యాయాలు ఏలూరు నుంచే ఎమ్మెల్యేగా సేవలందించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో డిప్యూటీ సీఎంగా, వైద్యారోగ్య శాఖ మంత్రిగానూ పని చేశారు. ఆయన మృతి పట్ల పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, పలువురు రాజకీయ ప్రముఖులుగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి, సెప్టెంబర్ 17 ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు తెలియజేయాలి: రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్




**హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, సెప్టెంబర్ 15: తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పలువురు ప్రముఖులు డిమాండ్ చేశారు. అలయ్ బలాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీమతి బండారు విజయలక్ష్మి నేతృత్వంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో "తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు, మహారాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ సీహెచ్. విద్యాసాగర్ రావు గారు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు, శ్రీ కోదండ రామ్ గారు ఎమ్మెల్సీ, శ్రీ అంజిరెడ్డి ఎమ్మెల్సీగారు, శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ గారు, శ్రీ బీఎస్ రాములు గారు, శ్రీ పాశం యాదగిరి గారు, శ్రీమతి పాదూరి కరుణ గారు తదితర సామాజిక, రాజకీయ, చారిత్రక రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రాష్ట్రాల్లో విలీనమైన ప్రాంతాల చారిత్రక సందర్భాలను అధికారికంగా నిర్వహిస్తున్న విధంగానే తెలంగాణలో కూడా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా కోరారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు: బండారు దత్తాత్రేయ

ఈ సందర్భంగా శ్రీ బండారు దత్తాత్రేయ గారు మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు అని అన్నారు. నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న అణచివేత, దోపిడీ, హింసను ఆయన వివరించారు.

కాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు ప్రజలపై సాగించిన దమనకాండ, హింస, నరమేధాన్ని ఆయన ప్రస్తావించారు. సుమారు 13 నెలల పాటు రజాకార్ల అరాచకంతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.

అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢమైన నాయకత్వంలో భారత సైనిక బలగాలు చేపట్టిన చర్యలతో నిజాం పాలనకు ముగింపు పలికి, తెలంగాణ ప్రాంతం భారత సమాఖ్యలో విలీనం అయిందని చెప్పారు. ఈ పరిణామంతో తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందారని పేర్కొన్నారు.

తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆ చారిత్రక ఘట్టాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని దత్తాత్రేయ గారు అన్నారు.

చరిత్రను మరచిపోకూడదు: విద్యాసాగర్ రావు

మహారాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ సీహెచ్. విద్యాసాగర్ రావు గారు మాట్లాడుతూ, తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

తాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో బైరాన్‌పల్లి గ్రామాన్ని సందర్శించిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. రజాకార్ల దమనకాండకు బైరాన్‌పల్లి ఒక విషాద సాక్ష్యంగా నిలిచిందని, అక్కడ జరిగిన ఘటనలు తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను, త్యాగాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు.


తెలంగాణ విమోచన పోరాట చరిత్రను రాజకీయాలకు అతీతంగా చూడాలని, నిజానిజాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ చరిత్ర, విమోచన పోరాటంలో అమరులైన వారి త్యాగాలకు సముచిత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు.

ఇతర వక్తలు మాట్లాడుతూ, సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ చరిత్రను ప్రజలకు, ముఖ్యంగా యువతకు మరింత చేరువ చేయవచ్చన్నారు. తెలంగాణ విమోచనకు సంబంధించిన చారిత్రక ఆధారాలను సేకరించి, పరిశోధనలు ప్రోత్సహించి, పాఠ్యాంశాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా భావితరాలకు చరిత్రను పరిచయం చేయాలని సూచించారు.

తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, సెప్టెంబర్ 17ను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించాలని సమావేశం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చరిత్రకారులు, సామాజికవేత్తలు, రాజకీయ నాయకులు, మేధావులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో మట్టి గణేష్ కి విశేష పూజలు



**హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, సెప్టెంబర్, 16: సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో సోమవారం నాడు మట్టి గణేష్ ను నెలకొల్పారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఎప్పటిలాగే ఆరు అడుగుల ఎకో ఫ్రెండ్లీ గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ విగ్రహ పూజా కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, సీనియర్ జర్నలిస్టులు జ్వాల నరసింహారావు, దేవులపల్లి అమర్, మట్టి గణేష్ విగ్రహ దాత ప్రజా దర్బార్ పత్రిక ఎడిటర్ వేణుగోపాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల బెడద నుంచి రక్షణ కల్పించాలి

**జహీరాబాద్: సెప్టెంబర్ 15 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల బెడదను అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ మున్సిపల్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం జహీరాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి.ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అప్పం శ్రావణ్ మాట్లాడుతూ.. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగిపోయిందని తెలిపారు. ఇటీవల వీధి కుక్కల దాడుల్లో పలువురు స్థానికులు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లేందుకు ప్రజలు, చిన్నారులు భయాందోళనలకు గురవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వీధి కుక్కల నియంత్రణకు మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కుక్కల నియంత్రణతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు.

## గోపు' ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు .

కరీంనగర్ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో మంగళవారం గణనాథునికి పోరండ్ల ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ప్రజలకు,పార్టీ శ్రేణులకు సూచించారు. నిష్ఠ, నియమాలతో గణనాథుడిని ఆరాధించాలని, ప్రజాజీవితంలో ఉన్న నాయకులు సామాజిక సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## కేసీఆర్ హయాంలో గిరిజనుల ఆత్మగౌరవానికి పెద్దపీట..





**వికారాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 15(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, ఆత్మగౌరవం, విద్య, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని బీఆర్ఎస్ మర్పల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు జై సింగ్ అన్నారు. మంగళవారం మర్పల్లి మండల కేంద్రంలోని ఎంసీఎం ఫంక్షన్ హాల్‌లో గిరిజన నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జై సింగ్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చడం, గిరిజన గురుకులాల విస్తరణ, పోడు భూములకు పట్టాల పంపిణీ, గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలకు పెద్దపీట వేసిందన్నారు. గిరిజన తండాలకు ప్రత్యేక గ్రామ పంచాయతీ హోదా కల్పించడం ద్వారా అక్కడి ప్రజలకు స్థానిక పాలనలో భాగస్వామ్యం కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని పోడు భూముల సమస్యపై చర్యలు చేపట్టి గిరిజన రైతులకు పట్టాలు పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. 2023లో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసి, పట్టాలు పొందిన రైతులకు రైతుబంధు, రైతుబీమా వంటి రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు గిరిజన గురుకులాలను విస్తరించడంతో పాటు ఉన్నత విద్య, విదేశీ విద్యకు అవకాశాలు కల్పించిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్యా మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ/ఎస్టిడిక్లరేషన్‌లో గిరిజనులకు పలు కీలక హామీలు ఇచ్చిందని జై సింగ్ గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టమైన కార్యాచరణతో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గా రిజర్వేషన్లను 10 శాతం నుంచి 12 శాతానికి పెంచడం, ప్రతి అర్హమైన గిరిజన కుటుంబానికి ?12 లక్షల ఆర్థిక సహాయం, ఇల్లు లేని ఎస్సీ/ఎస్టి కుటుంబాలకు ఇంటి స్థలం--ఇంటి నిర్మాణానికి ?6 లక్షలు, పోడు భూముల హక్కులను రక్షించడం, ప్రత్యేక ఎస్టి కార్పొరేషన్ల ఏర్పాటు, కొత్త ఎల్ టి డి ఏ ల ఏర్పాటు, ఎల్ టి డి ఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, ప్రతి మండలంలో గిరిజన గురుకులం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ సదుపాయాలు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం వంటి హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ నాయకులు సునీల్, మోహన్, హరి సింగ్, రాందాస్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు మధుకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య, మాజీ రైతుబంధు అధ్యక్షులు నాయబ్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సోహెల్, టౌన్ పార్టీ అధ్యక్షులు గఫార్, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రచయ్య, డి. అశోక్, కే శంకర్ రెడ్డి, సర్పంచ్ మహేందర్ ,సీనియర్ నాయకులు మంగలి రమేష్, కృష్ణారెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధులు వికాస్, యూసుఫ్ , షబ్బీర్ అలీ,గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో ఓజోన్ రన్ 2026 టీ-షర్ట్ ఆవిష్కరణ

### .SDGs కోసం ప్రజల ఉద్యమం”గా ఓజోన్ రన్ 5వ ఎడిషన్

SWAN -- Save Water And Nature వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ శ్రీమతి మేఘనా ముసునూరి, ఓజోన్ రన్ రేస్ డైరెక్టర్ శ్రీమతి కొయ్య సుధా రాణి, Dresscode వ్యవస్థాపకులు శ్రీ సంపత్ ఆధ్వర్యంలో, SWAN ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న “ఓజోన్ రన్ ఫర్ హ్యాపీనెస్ -- 5వ ఎడిషన్” టీ-షర్ట్ ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో ఘనంగా నిర్వహించారు.

SDGs కోసం ప్రజల ఉద్యమం” అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఓజోన్ రన్ ద్వారా ప్రజలు, కుటుంబాలు, పాఠశాలలు, సంస్థలు మరియు వివిధ వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, అవగాహనను కార్యాచరణగా మార్చడం ద్వారా ఆరోగ్యకరమైన, పచ్చదనంతో కూడిన మరియు సుస్థిరమైన భవిష్యత్తు కోసం సమిష్టిగా ముందుకు సాగడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

కార్యక్రమంలో భాగంగా యోగాచార్య పూజ్యశ్రీ జగన్ గురూజీ సమక్షంలో, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరఫున రాఘవ్ మరియు సతీష్ పర్యావరణహిత వేడుకలను ప్రోత్సహించేలా సీడ్ క్లే వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పండుగ అనంతరం ఈ విగ్రహాలను మొక్కలుగా పెంచేలా ప్రజలను ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని అందించారు.



అదేవిధంగా, సెప్టెంబర్ 11 నుంచి 13 వరకు నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో క్లే గణేశా మేకింగ్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా పిల్లలు, కుటుంబాలు మరియు మాల్ సందర్శకులను పర్యావరణహిత వేడుకల్లో భాగస్వాములను చేస్తున్నారు.

ఈ కార్యక్రమానికి విద్య, మీడియా, సామాజిక సేవ, పర్యావరణం మరియు కార్పొరేట్ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు మరియు కమ్యూనిటీ భాగస్వాములు హాజరయ్యారు. వారిలో ఓజోన్ రన్ వ్యవస్థాపకులు శ్రీ తీర్థ వున్నం, నెక్సస్ హైదరాబాద్ మాల్ డిప్యూటీ క్లస్టర్ డైరెక్టర్ శ్రీ అరవింద్ శ్రీవాస్తవ్, G. పుల్లారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్ శ్రీమతి శ్రీవిద్యా రెడ్డి, నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ AGM శ్రీ వేణు గోపాల్, Ignite Junior College వ్యవస్థాపకులు శ్రీ రమేష్, Curapod సహ వ్యవస్థాపకులు శ్రీ సూర్య, Siri Foundation ప్రతినిధి శ్రీ శరత్, Mr. Dinesh Choudhary, V.P of People for better Hyderabad, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఓజోన్ రన్ ఫర్ హ్యాపీనెస్ 5వ ఎడిషన్ సెప్టెంబర్ 20, 2026న నిర్వహించబడనుంది. ఆరోగ్యం, ఆనందం, పర్యావరణ బాధ్యత మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDGs) సాధన దిశగా సమిష్టి కార్యాచరణను ప్రోత్సహిస్తూ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.నెక్సస్ మాల్‌లో ఫన్ రన్‌లు మరియు సమయ నిర్దేశిత నేచర్ రన్‌లు జరుగుతున్నాయి.

## జహీరాబాద్ నియోజకవర్గంలో వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### - కొలువుదీరిన భారీ గణనాథులు

**జహీరాబాద్, సెప్టెంబర్ 15 ప్రజాబలం ప్రతినిధి:**









సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. జహీరాబాద్, కోహిర్, న్యాల్కల్, ఝరాసంగం, మొగడంపల్లి మండలాల్లో వివిధ ప్రాంతాల్లో భారీ ఎత్తున వినాయక మండపాలను ఏర్పాటు చేసి గణనాథుడి ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట్, హనుమాన్ మందిర్ రోడ్డు, నాగులకట్ట, దత్తగిరి కాలనీ, ఆదర్శనగర్, మహేంద్ర కాలనీ, శాంతినగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆయా మండపాలను విద్యుత్ దీపాలు, రంగురంగుల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాల్లో పుర ప్రముఖులతో పాటు మహిళలు, భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో వీరభద్రేశ్వర స్వామి ఆవిర్భావ ఉత్సవాలు



**జహీరాబాద్, సెప్టెంబర్ 15 ప్రజాబలం ప్రతినిధి:** పట్టణ పరిధిలోని చిన్న హైదరాబాద్‌లో గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో వీరభద్రేశ్వర స్వామి ఆవిర్భావ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీమజ్జగద్గురు పంచాచార్యుల దివ్యాశీస్సులతో లోకకల్యాణార్థం ఈ ఉత్సవాలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ 108 వీరేశ్వర శివాచార్య హిరేమట్ ధనసిరి మాట్లాడుతూ.. భాద్రపద మాసంలోని తొలి మంగళవారం శ్రీ వీరభద్ర స్వామివారు ప్రాదుర్భవించారని తెలిపారు. వీరశైవ కులానికి మూలాధారమైన శ్రీ వీరభద్ర స్వామివారి ఆవిర్భావ ఉత్సవం ప్రతి వీరశైవ కుటుంబానికి ముఖ్యమైన పర్వదినమన్నారు. ప్రతి ఇంటా స్వామివారికి విశేష ఆరాధనలు నిర్వహించి, సామూహిక జాగరణ ఉత్సవాల్లో భక్తులు పాల్గొనాలని కోరారు. వీరశైవ కుల సంఘాలన్నీ ఏకమై ధర్మ పరంపరను, కులాచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ధర్మానికి జయమని, ధర్మం ద్వారానే విశ్వశాంతి సాధ్యమని పేర్కొన్నారు. సమాజహితం కోసం వీరశైవులు స్వామివారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో తాలూకా జంగమ సమాజం అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి (రాజు స్వామి), పట్టణ అధ్యక్షులు మఠం శివకుమార్ స్వామి, అర్చకులు నరేష్ స్వామి, మల్లయ్య స్వామి, బస్వరాజ్ స్వామి (ఆర్టీసీ), మఠం చంద్రశేఖర్ స్వామి, రాజు స్వామి, వీరన్న స్వామి (ఉమాపతి), బస్వరాజ్ స్వామి, ఎం. మహారుద్రయ్య స్వామి (సీనియర్ జర్నలిస్ట్), శంకర్ స్వామి, మహిళలు అనిత స్వామి, మీనాక్షి స్వామితో పాటు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మల్లయ్య స్వామి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్

### - అమీర్‌పేట్ MROకు వినతిపత్రం





**అమీర్పేట్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్)** సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని కోరుతూ అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు అనంత పవన్ కుమార్ ఆధ్వర్యంలో అమీర్‌పేట్ ఎం ఆర్ ఓ కార్యాలయంలో వీఆర్వో విజయ్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బురుగుల శ్యామ్ సుందర్ గౌడ్ దిశా కమిటీ సభ్యులు హాజరై, సెప్టెంబర్ 17వ తేదీ ప్రాధాన్యతను వివరించి, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌కు తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి - సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కె. శ్రీశైలం గౌడ్ , సీనియర్ నాయకులు బిక్షపతి గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్, వెంకట ప్రసాద్, అరిజిత్ సింగ్, ప్రేమ్ సింగ్, నరేంద్ర చౌదరి, సి. కిషోర్ (కిట్టు), జి. ప్రశాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు సైతం మంత్రికి కృతజ్ఞతలుచెప్పేలా

## అభివృద్ధితో ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** మారుమూలన ఉన్న




గ్రామాలు మంత్రి దామోదర రాజనర్సింహ,ఆలోచనతో జీవం పోసుకుంటున్నాయిఅభివృద్ధి పనులతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి,ఎన్నో ఏళ్ల ఎదురుచూపులకు నేడు పరిష్కారంలభిస్తోంది!మంత్రి దామోదర రాజనర్సింహ, కృషితో ?17.70 కోట్లతో సింగూర్, బ్యాక్ వాటర్, మునిపల్లి, మండలం గార్లపల్లి, సమీపంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణపనులుకొనసాగుతున్నాయి,ఈవంతెన పూర్తయితే 30 గ్రామాల ప్రజలకు మండల కేంద్రం, జిల్లా కేంద్రానికి రాకపోకలు సులభతరం కానున్నాయి. సుమారు 20 కిలోమీటర్ల ప్రయాణ దూరం తగ్గనుంది. బుదేరా--సిరూర్, రోడ్డు ద్వారా సింగూరు బ్యాక్ వాటర్ అంచున ఉన్న సుమారు 20 గ్రామాలకు కొత్త జీవం పోసే మంత్రి ఆలోచన ఇది,, కేవలం ఒక బ్రిడ్జి కాదు మారుమూల గ్రామాల భవిష్యత్తుకు వేసిన బంగారుబాట ,ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి, దూరంగా ఉన్న గ్రామాలు మంత్రి దామోదర రాజనర్సింహ, దూరదృష్టితో నేడు అభివృద్ధి బాటలో అడుగులువేస్తున్నాయిసింగూరు బ్యాక్ వాటర్ ప్రాంతం భవిష్యత్తులో అద్భుతమైన టూరిజం స్పాట్‌గా మారే దిశగా ఈఅభివృద్ధి ఒకగొప్ప అడుగు, ఊఎవరు హించని స్థాయిలో అభివృద్ధి పనులు, ప్రజలు ఊహించిన దానికంటే గొప్పగామార్పు, మటలతో కాదు చేతలతో నిరూపిస్తున్న మంత్రిదామోదరరాజనర్సింహ,ప్రజల కష్టాలను అర్థం చేసుకునే నాయకుడు మారుమూల గ్రామాలకు జీవం పోసే నాయకుడు,అభివృద్ధిని ప్రజల గడపకుతీసుకెళ్లేనాయకుడు, మనదామోదర రాజనర్సింహ పజలకోసం,ప్రాంత అభివృద్ధి కోసశీ తెలంగాణ భవిష్యత్తు కోసం!

# మహాగణపతిని దర్శించుకున్న జోగిపేట 13వ వార్డు కౌన్సిలర్ పట్లూరి శివ శేఖర్




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** జోగిపేట శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో ఏర్పాటుచేసిన, మహాగణపతిని, దర్శించుకుని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జోగిపేట మున్సిపాలిటీలో గణపతి మండపాల ద్వారా భక్తి ఐక్యత చైతన్యం పెంపొందించే, కార్యక్రమాలు నిర్వహిస్తున్న, ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు, వినాయకుని ఆశీస్సులతో జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పల్లెలు సిరిసంపదలతో కళకళలాడాలని, ఆయన ఆకాంక్షించారు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించాలి, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు, తెలిపారు, ఈ కార్యక్రమంలో రంగంపేట కుమార్, ఠాకూర్ శ్రీనివాస్, దాకురి అశోక్, ఆకుల శంకర్, డాక్టర్ సోమప్ప, మనీ పవన్, సత్యం,రాజు, బరుడి వీరేశం, నాగులపల్లి యాదగిరి, దాకురి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## రాఘవేంద్ర కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు....



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1 లో వినాయక చవితి సందర్భంగా బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతి మహాస్వామి వారికి విశేషంగా వేదమంత్రోచ్చరణల మధ్య పూజా కార్యక్రమాన్ని అర్చకులు గోమటం మురళీమోహన్ ఆచార్యులు నిర్వహించారు. కాలనీవాసులు పి. పద్మారావు,కే. శ్రీనివాసులు, శివకుమార్ దంపతులచే శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నివేదించిన ప్రత్యేక ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ అధ్యక్షులు సందీప్ కుమార్,యూత్ సభ్యులు ప్రశాంత్,జ్ఞానేశ్వర్, ప్రవీణ్,నిఖిల్,అఖిల్,నాగరాజ్ కార్తీక్,భరత్, క్రాంతి ,సింహాద్రి, కమల్ కుమార్,కాలనీవాసులు, మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్పల్లి గణనాధుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మధు గు రామేశ్వర్




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా;:** మర్పల్లి మండలం మర్పల్లి హనుమాన్ టెంపుల్ వద్ద గణనాధుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మధు గు రామేశ్వర్ భక్తిశ్రద్ధలతో గురువులతోపూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు పూజా కార్యక్రమంలో సర్పంచ్ మధు గు రామేశ్వర్, యువ నాయకుడు వార్డు మెంబర్ భరత్, శేఖర్ యాదవ్ పెద్దలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని భరత్ తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్లు టవర్స్

## నాలుగు నియోజకవర్గాల్లో దరఖాస్తుల గడువు పొడిగింపు
## సెప్టెంబర్ 20 వరకు దరఖాస్తుల స్వీకరణ
## వరుస సెలవులు, పండుగల దృష్ట్యా నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 15, 2026: హైదరాబాద్ క్యూర్ పరిధిలోని ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకం కింద నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 20, 2026 వరకు పొడిగించారు. రెండో శనివారం, ఆదివారం, పండుగలు మరియు ఇతర వరుస సెలవుల కారణంగా దరఖాస్తుల గడువును పొడిగించాలని వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తులు అందాయి. వాటిని పరిశీలించిన అనంతరం దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 20 వరకు పొడిగించాలని నిర్ణయించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్ శ్రీ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు.




ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా తొలుత 16 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి దరఖాస్తులను స్వీకరించి, లాటరీ ద్వారా ఇండ్ల కేటాయింపు ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలైన చాంద్రాయణగుట్ట, ఎల్‌బీ నగర్, ముషీరాబాద్ మరియు గోషామహల్ పరిధిలో నిర్మించనున్న టవర్లలోని ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ముగిసినప్పటికీ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, వరుస సెలవులు మరియు పండుగలను దృష్టిలో ఉంచుకొని గడువును సెప్టెంబర్ 20, 2026 వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు.

సంబంధిత నాలుగు నియోజకవర్గాల ప్రజలు ఈ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని, సెప్టెంబర్ 20లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని శ్రీ వి.పి. గౌతమ్ విజ్ఞప్తి చేశారు.

పథకానికి సంబంధించిన అర్హత ప్రమాణాలు మరియు ఇతర నిబంధనల్లో ఎటువంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. మరిన్ని వి వ ం ా ల క ు tghb.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. లేదా తెలంగాణ హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ నంబర్ 040–24603572ను సంప్రదించవచ్చు.

# బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోండి

## సీసీటీవీ పుటేజీ ఆధారంగా విచారణ జరపండి
## ప్రజలు వేసిన ఓటును దుర్వినియోగం చేసిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేయాలి
## రాష్ట్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నేత ఇందిరాశోభన్ ఫిర్యాదు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులు, ఇతర అధికారుల పట్ల అత్యంత అసభ్యంగా ప్రవర్తించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి ఆమె ఒక లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. చట్టసభల పవిత్రతను మంటగలుపుతూ,





మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన సదరు ప్రజా ప్రతినిధులపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వారు పోటీ చేయకుండా అడ్డుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఎన్నికల సంఘం ద్వారానే ఏ పౌరుడికైనా ఓటు హక్కు లభిస్తుందని, అలాంటి ఓటర్ల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులే, ఇలా ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమంటే ఓట్లను దుర్వినియోగపరచడమే అవుతుందన్నారు.

**అర్ధనగ్న ప్రదర్శనలు, దాడులకు యత్నం..**

ఈ నెల 7న తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణం వద్ద బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన పేరుతో సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించారని ఇందిరాశోభన్ తన ఫిర్యాదులో ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసుల ముందే కనీస ఇంగితజ్ఞానం లేకుండా తమ టీ షర్టులు విప్పేసి అర్ధనగ్నంగా ప్రదర్శనకు దిగారని మండిపడ్డారు. అంతేకాకుండా ఇతర పోలీసు అధికారుల కాలర్లు పట్టుకుని దాడికి యత్నించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆమె విమర్శించారు. చట్టాలను అమలు చేసే పోలీసుల పట్ల, అందులోనూ మహిళా అధికారుల పట్ల చట్టసభల ప్రతినిధులే ఇలా అమానుషంగా ప్రవర్తించడం వారి నైతిక పతనానికి నిదర్శనమని ఘాటుగా స్పందించారు.

**రాజ్యాంగ విలువల ఉల్లంఘనే..**

నిరసన తెలపడం ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కే అయినప్పటికీ, అది ఇతరుల గౌరవానికి, ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఉండకూడదని ఇందిరాశోభన్ గుర్తుచేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14, 15, 21లతో పాటు, భారత న్యాయ స్మృతి ప్రకారం మహిళల పట్ల ఈ తరహా ప్రవర్తన తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి గెలిచిన ప్రజాప్రతినిధులే.. ఆ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిం చడాన్ని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించాలని కోరారు.

**సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా విచారణ జరపాలి**

ఈ ఘటనపై అసెంబ్లీ ప్రాంగణంలోని సీసీటీవీ ఫుటేజీలు, వీడియోల ఆధారంగా సమగ్ర విచారణ జరిపించాలని ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. నైతిక పతనం, రాజ్యాంగ విలువల ఉల్లంఘన కింద ఈ ఘటనను పరిగణించి బాధ్యులైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తరహా నేరపూరిత మనస్తత్వం ఉన్న వ్యక్తులు భవిష్యత్తులో తిరిగి చట్టసభల్లో అడుగుపెడితే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ల

ప్రజాస్వామ్య విలువలను, మహిళల ఆత్మగౌరవాన్ని రక్షించే దిశగా ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించి కఠిన నిర్ణయం తీసుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు ఆమె తన వినతిపత్రంలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మహిళా నాయకులు రేణుక గౌడ్, రజని, జోత్న్స తదితరులు ఎలక్షన్ కమిషన్ ను కలిసిన వారిలో ఉన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com